2014 ఆగష్టు

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 100/-

పోషక చందా రూ. 500/-

జీవిత చందా రూ. 1000/-

విడి ప్రతి రూ. 10/-

**మా చిరునామా :**

ఎడిటర్

పరిశుద్ధత

పోస్‌బాక్స్ నెం. 28

ఒంగోలు - 523001

ఫోన్ : 08592-231281

## లోపలి పేజీల్లో...

| | | |
|---|---|---|
| సంపాదకీయం | | 02 |
| | ఎడిటర్ | |
| అపొస్తలుడు | కొడవటికంటి | 03 |
| లియో టాల్‌స్టాయ్ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| క్రైస్తవులు భయపడతగునా | | |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 10 |
| హాగరు | స్త్రీల విభాగము | 14 |
| | శ్రీమతి రేచల్ జోసఫ్‌గారు | |
| మావయ్య కథలు | | 15 |
| | రెవ.డా.కె.జోసఫ్‌గారు | |
| సమస్తమును సమకూడి జరుగుచున్నవి | | 17 |
| | రెవ.డా.కె.జోసఫ్‌గారు | |
| యెహోషువ అను యౌవస్తుడు | | 19 |
| | బ్రదర్ కె. సామ్రాట్‌గారు | |
| సాక్ష్యము | షేక్ మీరావలి, గుంటూరుజిల్లా | 20 |
| విశ్వము | శ్రీమతి రిబ్కా విక్రాంత్ | 21 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | 22 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |
| జారస్త్రీ | (కవిత) | 21 |
| | డెస్మండ్ క్రిస్టఫర్ | |

India Evangelistic & Relief Fellowship

| **EVANGELISM** | **RELIEF** |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రభువునందు ప్రియ పరిశుద్ధ పాఠకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు.

పత్రికను ప్రశంసిస్తూ వ్రాసిన ఉత్తరాలనుబట్టి ఫోన్‌కాల్సనుబట్టి నా ధన్యవాదములు. ఈ నెలలో కొన్ని క్రొత్త శీర్షికలు కూడా జత చేశాను. పజిల్స్ చాలా కష్టముగా వుంటున్నవి అందువల్ల వ్రాయలేక పోవుచున్నాము అని వ్రాస్తున్నారు. కాబట్టి ఈ నెల నుండి చాలా సింపుల్‌గా ఇయ్యబడుతున్నాయి. మీరు కూడా మీ శీర్షికలు, కవితలు, జోక్స్, పజిల్స్ పంపవచ్చును.

పరిశుద్ధ ప్రవాహాని టీ.వి. కార్యక్రమము ప్రతి నెల సోమ, మంగళ, బుధవారములు సాయంత్రం 6 నుండి 7 వరకు ప్రసారం చేయబడునని తెలియజేయుచున్నాము. గురు, శుక్ర, శనివారములు కూడా ఏదో ఒక సమయంలో మరలా వేస్తారు. దీని కొరకు ప్రార్థించండి ఈ పరిచర్యలో మీ ప్రార్థనలు, ఆర్థిక సహాయములు ఇచ్చి భాగస్తులు కావలెనని మనవి చేస్తున్నాను.

మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఈ నెల నుండి 'పరిశుద్ధత' మాసపత్రిక ఇంటర్నెట్ ఎడిషన్‌ను ప్రారంభించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. ఇక నుండి మీకు పోస్ట్‌లో పత్రిక రావటం ఆలస్యం అయితే పత్రికను ఇంటర్నెట్‌లో www.holinessmagazine.com అనే వెబ్‌సైట్ ద్వారా చదువుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, అంతేకాక పాత సంచికలు కూడా మీరు డౌన్‌లోడ్ చేసుకొని చదువుకోవచ్చు. ప్రస్తుతానికి 2014 జనవరి నుండి మీకు అందుబాటులో వుంటాయి. విదేశాలలో ఉన్న మీ బంధువులు, స్నేహితులకు తెలియజేసి వారి ఆత్మీయ మేలులకు సహకరించగలరని కోరుచున్నాను.

–ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

6

– కొడవటికంటి

ఆ ఆఖరు రాత్రి చాలా ప్రొద్దుపోయి యెరికో ప్రాంతం నుండి తిరిగి వచ్చారు. ఆ రోజు ఉదయం చీకటితోనే యొర్దాను అవతల బేతనియకు పయనమయ్యాడు. అప్పటికి ఐదు నెలల నుండి యొర్దాను పొర్లిపారుతున్నది. అంటే అక్కడ నుండి వచ్చే జనం, వారి నోట వినవచ్చే క్రొత్త విషయాలు, కోతకాలంలో యొర్దాను గట్ల మీద నుండి పారుతుందట. మొదట్లో ఈ మాటలు యెరూషలేము వారు అంతగా పట్టించుకోలేదు. ఒకరోజు సన్హెద్రిన్ సభ్యుడైన మోజాను సమావేశానికి పిలుపు ఇచ్చాడు. ఈ తాత్కాలిక సమావేశానికి ఇరవై ముగ్గురు సభ్యులు మాత్రం హాజరైతే చాలు. ఆ సభలో మోజాను యొర్దాను ఒడ్డున బాప్తిస్మము ఇస్తున్న యోహాను గురించి తీవ్రమైన పదజాలము ఉపయోగించాడు. వారించిన సభ్యులతో యోహాను ఇంతకంటే కఠినమైన మాటలు – పరిసయ్యులలో కొందరిని సర్పసంతానమా అని పిలిచినట్లు చెప్పాడు. యోహాను నోరు వెంటనే మూయించకపోతే ఇకమీదట సన్హెద్రిన్ సభ విలువలేనిదిగాను, పనికిరానిదిగాను ప్రజలు భావిస్తారు అన్నాడు. కనుక సభవారు వెంటనే బాప్తిస్మములు ఇస్తున్న యోహానును సభ యెదుట హాజరుపరచి విచారించవలెనని అన్నాడు.

అందుకు షావూలు ఆ వ్యక్తి అంతస్తు తెలియకుండా, అతని మీద ప్రాథమిక విచారణలో నేరము ఆరోపించ బడకుండా సభకు రమ్మని చెప్పటం సబబు కాదు. గనుక ముందు సభలోని వారుకాక వెలుపలి వారు అనగా యాజకులను, లేవీయులను పంపి, వారు ఇచ్చిన సమాచారం ప్రకారం తగిన నిర్ణయాన్ని తీసుకోవచ్చు అన్నాడు.

అప్పుడు ఎస్టమో 'యాజకులు, లేవీయులు మాత్రమే వెళ్ళి సభకు సరియైన నివేదిక ఇవ్వలేరు. గనుక, ఇక్కడ ఉన్న శిష్యులలో చురుకైన వారు, బుద్ధి కుశలతగలవారు అయిన ఇద్దరిని యాజకులతో కలిపి పంపటం మంచిది' అని అన్నాడు.

సన్హెద్రిన్ సభ మామూలుగా దేవాలయంలోనే, రాళ్ళు పరచిన స్థలములో సమావేశమవుతుంది. మూడు అంతస్థులతో అర్ధచంద్రాకారముగా పెద్ద ఆసనాల మీద కూర్చుంటారు. ప్రధాన యాజకుడు మధ్యలో ఉండి, ఈ చివరన వాది తరఫున న్యాయవాది, ఆ చివరన ప్రతివాది తరఫున న్యాయవాది కూర్చుంటారు. మధ్యలో ముద్దాయి నిలబడి వుంటాడు. మధ్య బల్లమీద శాస్త్రులు కూర్చుంటే సభా ప్రాంగణం చివరలో పరిసయ్యుల యొక్క సద్దూకయ్యుల యొక్క శిష్యులు, పురప్రముఖులు కూర్చోవచ్చు. ఈనాటి సమావేశానికి ఇరవైముగ్గురు మాత్రమే సభ్యులు హాజరైనారు. ఇది అత్యవసర సమావేశము. పురప్రముఖులు ఎవరూ లేరు. సభ సభ్యులైన ఇరువది ముగ్గురిలో కుప్రీయుడైన యోసేపు కూడా ఉన్నాడు.

అప్పుడు కుప్రీయుడైన యోసేపు యాజకులతోను, లేవీయులతోను, తార్సువాడైన సౌలును, సిరియావాడైన బెన్నియను పంపవలెనని కోరాడు. కనుక యోహాను యొద్దకు వెళ్ళువారిలో తను, బెన్నియ ఇద్దరు శిష్యులుగా నిర్ణయింప బడినారు. మరునాడు ఉదయం తను తార్సు ప్రయాణం మాను కొని బెత్‌బెరా ప్రయాణానికి సిద్ధపడ్డాడు. మొత్తం ఏడుగురు వృద్ధులైనందున గుఱ్ఱపు బగ్గీ ఏర్పాటు చేయవలసిన వచ్చింది. సౌలుకు గుఱ్ఱపుబగ్గీ స్వారీ అంటా ఇష్టం కానీ, బగ్గీలో విధిలేక కూర్చున్నాడు.

యెరూషలేము నుండి యెరికో దారిలో ఇరవై కిలోమీటర్లు ప్రయాణం చేసిన తర్వాత కుడివైపుగా దారి చీలుతుంది. దాని అంతా పల్లమే. యొర్దాను నదికంటే యెరూష లేము దేవాలయం మూడువేల ఐదువందల అడుగుల ఎత్తులో ఉన్నందున యెరికో వైపు ప్రయాణం చాలా తొందరలో ముగు స్తుంది. ఉదయం వేకువనే ఏంటనీ గోపురం మీద నిలు చుండిన యాజకుల చేతిలో వెండి బూరము మ్రోగగానే ఉదయం నైవేద్యపు గొఱ్ఱెపిల్ల బలి అర్పించబడుతుంది. ఆ కార్యక్రమం అయిపోయిన తర్వాత

అంతా కలసి బయలుదేరారు.

యెరూషలేములో విద్యాభ్యాసమునకు వచ్చిన తర్వాత ప్రధానయాజకులతోగాని, శాస్త్రులతోగాని ఎక్కడికైనా వెళ్ళటం కేవలం శిష్యునిగా మాత్రమే. కాని ఈసారి వెళ్తున్న చోటు మనుష్యులను పరిశీలించి నివేదిక సమర్పించే బాధ్యతతో కూడినది. అందువలన సౌలు గంభీరంగా కూర్చున్నాడు. తనతో వస్తున్న వారు చాలా అనుభవం కలిగినవారు. వారు మాట్లాడుకొనేది వినటమే కాని తను ఏమీ మాట్లాడకూడదు అనుకున్నాడు.

వారిలో అజూబా అనే అతను ఎక్కువ మాటకారి. అతనే ఈ ప్రయాణానికి పెద్ద అనిపిస్తోంది. గొర్రెల ద్వారం గుండా బండి బయటకు వచ్చేటప్పుడు ఎత్తు కొండ శిఖరము నుండి క్రిందకు దిగుతున్నట్లుగా తోస్తుంది. ఎదురుగా వేరొక కొండ, అదే ఒలీవల చెట్లు కలిగిన కొండ. అక్కడే గెత్సెమనే తోట కూడ ఉంది కెద్రోను వాగులోనికి బండి దిగి ఉత్తరంగా ప్రయాణం చేసేటప్పుడు తలవంచి చూశాడు. ఈ బాట మీదుగానే ఎంతోమంది రాజులు ప్రయాణం చేశారు. ఎంతో పురాతనమైన పెద్ద చరిత్రగల పట్టణం. ఈ వాగు కూడా ఎన్నో చరిత్రలను జ్ఞప్తికి తెస్తుంది. ఉత్తరపు దిక్కుగా ప్రయాణం చేసి బేతేలు మీదుగా తూర్పుకు తిరిగితే ప్రయాణం ఎత్తుపల్లాలు లేకుండా సాగుతుంది. కానీ సమరయ ప్రాంతం వైపు కన్నెత్తి చూసినా పాపమే అనుకొనే మనుష్యులతో తను ప్రయాణం చేస్తున్నాడు.

అజూబా గొంతు సవరించుకొని కొద్దిగా దగ్గాడు. అంటే తను ఎదో మాట్లాడబోతున్నాడని అందరూ అతనివైపు చూశారు.

"హూస్మానియా కుటుంబం ముగింపు తోటి ఇక మెస్సయ్యా ప్రసక్తి లేదనుకొంటుంటే ఈ వంద సంవత్సరాలలో పదముగ్గురు మెస్సయ్యలు వచ్చి కాలగర్భంలో కలిసిపోయారు. నాలుగువందల సంవత్సరాలు ప్రవక్తలులేని ఇశ్రాయేలీయులు మరియొక ప్రవక్తను భరించగలరు కాని మరొకరు నేనే మెస్సయ్యను అంటే భరించలేరు" అని తన మొదటి ప్రసంగం పూర్తిచేసి ఏమంటారు? అన్నట్లు చూశాడు.

అందరూ కొంచెంసేపు మౌనంగా ఉన్న తర్వాత హదన్యా కలుగజేసుకొని "ఇప్పుడు ఈ యోహానును కూడా కొందరు రాబోయే మెస్సయ్య ఇతనేనేమో అని చూస్తున్నారు" అన్నాడు.

అజూబా "మరికొంతమంది ఇతనిని యిర్మీయా అని, మరికొంతమంది మోషే చెప్పిన ప్రవక్త ఇతనేనని. మరి కొందరు రాబోయే ఏలియా ఇతనేనని అంటున్నారు" అన్నాడు.

ఏలియా పేరు వినగానే సౌలు ఉలిక్కిపడ్డాడు. తన చర్మం మీద వెంట్రుకలు నిక్కబొడుచుకున్నట్లుగా అనిపించింది. కొంచెం సర్దుకొని కూర్చున్నాడు. బండి ఒలీవల కొండను చుట్టి యెరికో ప్రధాన రహదారి మీద హుషారుగా పోతుంది. బయట ఎండ ఇంకా ముదరలేదు. చల్లగాలి తగుతులున్నట్లుగా ఉంది. అంతా పల్లపు ప్రయాణం. ఎదురయ్యే ప్రతి కొండను చుట్టుకొని రావడం, దానికి తోడు ఎత్తయిన చెట్లు ముందు ఏముందో ఊహించలేము. అందుకే దీనిని దొంగల దారి అంటారు.

మిగిలిన ప్రవక్తలందరూ మరణించారు. కానీ మరణం చూడని ప్రవక్త, ఊరులేదు, గోత్రం లేదు, తల్లిదండ్రులు ఎవరో తెలియదు. హీయేలు యెరికో పట్టణాన్ని తిరిగి కట్టాలని అనుకోవటం, అహాబు శంఖుస్థాపన కార్యక్రమానికి అధ్యక్షత వహించటం, పునాది వేసినప్పుడు హీయేలు పెద్ద కుమారుడు అబీరాము చనిపోవటం జరిగాయి. ఆ దినాలలో ఇశ్రాయేలీయు లందరు ఈ విషయమే మాట్లాడుకొనే వారట. యెహూషువ యెరికోకు ఇచ్చిన శాపాన్ని లెక్కచేయక, తన కుమారులను పోగొట్టుకొనిన హీయేలుకి స్నేహితుడై, దేవాది దేవునికి వ్యతిరేకముగా ఎన్నో కార్యములు తలపెట్టిన అహాబుకు అడ్డుకట్టగా నిలిచిన ఈ ఏలియావంటి ధైర్య సాహసములు కలిగిన ప్రవక్త ఈ యోహాను అయితే మరి నేటి నేతలను ఎదుర్కొంటారా? పామర జనానికి పాఠాలు చెప్పటం తేలికే. యాజకులను, పరిసయ్యులను ఏమి అన్నా పర్వాలేదు. అన్నాగారి వ్యాపారానికి తగలనంత వరకు ఏ ప్రవక్తనైనా అతను భరించగలడు.

"ఇతనికి చాలమంది శిష్యులున్నారండీ! వారంతా ఇతనికి అడవిలో దొరికే తేనె, అడవి మిడతలను ఆయన భోజనానికి సిద్ధపరుస్తారు" అన్నాడు అజూబా.

"అయితే యోహాను నాజీరా?" ప్రశ్నించాడు హదన్యా.

"ఔను, ఇతను చిన్నతనం నుండి అరణ్యంలో ఎస్సీన్స్ తెగవారితో పెరిగినట్లుగా చెప్తారు. కానీ గలలీయులు యొర్దాను దాటే చోటునే ఎందుకు ఈ బాప్తిస్మ కార్యక్రమం మొదలు పెట్టాడో అర్థంకావడం లేదు" చెప్పాడు అజూబా.

"ఇతని దగ్గర గలలీయులు ఎక్కువమంది శిష్యులుగా చేరినట్లుంది. అంతెందుకు, బెత్సయిదా వాడైన యోహాను అనబడే జెబదయి కుమారుడు కూడా ఈ యోహానుకు శిష్యుడైనట్లుగా చూచాను. ఈ యోహాను బాగా ఆస్థిపరుడు. యెరూషలేములో మంచి పలుకుబడి ఉంది. మన ప్రధాన యాజకుడు కూడా ఇతనికి నెలవైనవాడు" అన్నాడు అజూబా.

"మరి అటువంటప్పుడు ఈ యోహానుతో ఏమి పని? ఇతను, చేపల వ్యాపారం మానివేస్తాడా?" అని ప్రశ్నించాడు హదన్యా.

"అదేమీ లేదు. ప్రధానయాజకుని సంస్థానానికి వారు చేపలు తెచ్చినప్పుడు, యెరూషలేములో పండుగ ఆచరించ డానికి వచ్చినప్పుడు, కొద్దిరోజులు యోహాను శిష్యులుగా ఉండి మరలా వెళ్ళిపోతారు. ఈ గలలీయులు అందరూ అంతే. యోహానే కాదు, ఇంకా చాలామంది భక్తిగల గలలీయులు ఈ యోహాను దగ్గర బాప్తిస్మము స్వీకరించారు" అన్నాడు అజూబా.

అప్పుడు మొదటిసారిగా షావూలు కలుగజేసికొని "అయ్యో, గలలీయులు మాత్రమే కాదండీ బాబూ, యెరూషలేము వాసులు, యూదయ ప్రాంతపు వారు, యొర్దాను అవతల ఉండే రూబేనీయులు, గాదీయులు, కొంతమంది సద్దూకయ్యులు, సైనికులు, ఒకరేమిటి అన్ని తరగతుల వారు అతనిచేత బాప్తిస్మము పొంది పాపములు ఒప్పుకుంటున్నారట. ఇప్పుడు మీరే చూస్తారుగా" అన్నాడు.

సౌలుకు కొంచెం ఆసక్తి కలిగింది. ఇన్ని వందల సంవత్సరాల తర్వాత ఇశ్రాయేలీయులలో దైవచింతన, పాపక్షమాపణ, ఒప్పుకోలువంటి ప్రేరణ పుట్టించిన వారు ఎవరైనా ఘనులే అనుకున్నాడు. తన తోటి శిష్యుడైన బెన్నియ 'అతను చాలా మొరటుగా కనిపిస్తాడు. ఒంటె రోమములతో చేసిన అంగీ, నడుముకు తోలుదట్టీ, పొడవైన జుట్టు సుమారైన గడ్డం, అలసిపోని మొహం, అతని దృష్టిలో పరిసయ్యుడు, సుంకరి ఒక్కటే అన్నప్పుడు సౌలు కొంచెం బాధపడ్డాడు.

బండి యెరికో మార్గం నుండి బెత్‌బెరా మార్గంవైపు తిరిగింది. దారి కొంచెం కష్టంగా ఉంది. కుదుపులు ఎక్కువ య్యాయి. బెత్‌బెరా వైపు ప్రయాణం చేసే జనం, అటు నుండి తిరిగి వచ్చే జనంతో బాట ఇరుకుగా ఉండి. అంతా ఏదో ఉత్సవం చూడటానికి పోతున్నట్లు కనిపిస్తున్నారు. జనసము దాయం చూస్తుంటే సౌలుకు పస్కా పండుగలో యెరూషలేముకు వచ్చే జన సమూహంలాగ కనబడ్డారు. పస్కా పండుగ యాత్రికుల దగ్గర గొఱ్ఱెలు ఉంటాయి. ఈ సమూహము దగ్గర గొఱ్ఱెలు లేవు. అంతే భేదం. కొంతమంది చాలా దూరం నుండి ప్రయాణం చేసిన వారిలా కనిపిస్తున్నారు. ఎదురుగా ఉన్న కొండ చుట్టూ తిరిగితే యొర్దాను తీరం కనబడుతుంది.

ప్రపంచంలో అన్నీ నదులు సముద్రములో కలుస్తాయి. ఇది నిజం, యథార్థం. అయితే యొర్దాను విషయంలో మాత్రం అంచనా తప్పు. యొర్దాను నది హెర్మోను పర్వతము మీద గలిలయ సముద్రములో (సరస్సు)లో పడి అక్కడ నుండి అనేక వంపులు తిరిగి డెబ్బై మైళ్ళు ప్రయాణం చేసి మృత సముద్రం చేరుతుంది. హెర్మోను కొండమీద మంచు కరగటం వల్ల ఎండాకాలం అంటే కోతకాలం మొదట్లో పరవళ్ళు త్రొక్కి ప్రవహిస్తుంది. అంతవరకు ఈ నదిలోని నీరు మంచినీరే. అంటే త్రాగటానిక యోగ్యమైనదే, కానీ ఒక్కసారి ఉప్పద సముద్రంలో అంటే మృత సముద్రంలో చేరి ఉప్పు నీళ్ళు అయిపోతాయి. ఈ మృతసముద్రం పొడవు 42 కి.మీ. వెడల్పు 20 కి.మీ. మాత్రమే. మరి ఏ సముద్రంతో సంబంధం లేకుండా మిగిలిన సముద్రాల మట్టము కంటే 1200 అడుగుల లోతులో భూమి మీద ఉంది.

**(సశేషం)**

సీరియల్

# నిజం దేవునికి తెలుసు కాని...



## (లియో టాల్‌స్టాయ్)

**గత సంచిక తరువాయి....**

ఇవాన్ ఆక్సినోన్ అనే యవ్వనస్తునికి 'వాల్డామీర్' అనే పట్టణంలో రెండు షాపులు, ఒక ఇల్లు ఉన్నవి. ఇతను ఉంగరాల జుట్టు కలిగిన అందమైనవాడుని, చక్కగా పాటలు పాడుటలో అమితాసక్తి కలిగివున్నాడు. త్రాగినప్పుడు – కొంచెం ఎక్కువగా త్రాగితే అప్పుడు కొంచెం గోలచేసేవాడు. పెండ్లి అయిన తర్వాత త్రాగుడుమానినా అప్పుడప్పుడు తాగుతూ వుండేవాడు.

ఒక ఎండాకాలము రోజు 'నిజరీ' సంతకు వెళ్ళటానికి బయలు దేరాడు.

అతని భార్య "ఇవాన్ ఆక్సినోన్! ఈ పూట సంతకు వెళ్ళవద్దు. రాత్రి నిన్ను గురించి ఓ చెడ్డ కలగన్నాను" అన్నది.

అందుకు ఇవాన్ "నేను సంతలో తప్పిపోతానని భయమా?" అన్నాడు నవ్వుతూ.

"అదేమో నాకు తెలియదు. కాని నువ్వు సంతనుండి తిరిగి వచ్చినప్పుడు నీ తలమీద టోపీ తీస్తే నీ వెంట్రుకలన్నీ తెల్లబడిపోయాయి అన్న పీడకల వచ్చింది" అన్నది.

"అట్లయితే అది మంచి శకునమే! అంటే ఇప్పుడు నేను సంతలో ఈ సామానంతా అమ్మి నీకు ఓ బహుమానము తీసుకొనివస్తాను చూడు" అని బండిలో సంతకు వెళ్ళి పోయాడు. అలా సగం దూరము ప్రయాణము చేసిన తర్వాత తనకు పరిచయమున్న మరో వ్యాపారిని కలుసుకున్నాడు. వారిద్దరు ఒక సత్రంలో బసచేసారు. ఇద్దరు కలిసి టీ త్రాగి ప్రక్కప్రక్కనే ఉన్న ఎవరి గదులలో వారు నిద్రపోయారు.

ఆక్సినోన్ ఎప్పుడూ పెందలకడనే నిద్రలేచి చల్లపూట ప్రయాణం చేసే అలవాటు ఉండడం వలన తన బండి నడిపే వానిని లేపి గుఱ్ఱాలను బండికి కట్టమన్నాడు. తను బసచేసిన సత్రం యజమాని సత్రం వెనుక భాగాన నివశిస్తున్నాడు. అతనికి చెల్లించవలసిన అద్దె చెల్లించి ప్రయాణమై పోయాడు. ఇరవై అయిదు మైళ్ళ తరువాత గుఱ్ఱాలకు కొంచెం మేత వెయ్యాలని ఓ సత్రం వద్ద ఆగి, పంచలో తను కూడా ఆగి, విశ్రాంతి తీసుకొని అల్పాహారము చెయ్యమని సత్రం వారికి చెప్పి తన చేతిలోని 'గిటారు' తీసుకొని పాడడం ప్రారంభించాడు. అంతలో ఓ పోలీసు ఆఫీసరు బండి వచ్చి ఆగింది. ఓ ఆఫీసరు కిందకు దిగాడు. అతనివెంట ఇద్దరు సిపాయిలు వచ్చారు. ఆ ఆఫీసర్ ఆక్సినోన్‌తో మాట్లాడాడు. "కొంచెం టీ తీసుకుందామా?" అని ఆక్సినోన్ వారిని అడిగాడు.

కాని ఆఫీసరు "నువ్వు రాత్రి ఎక్కడ పడుకున్నావు? నువ్వు ఒక్కడివే ఉన్నావా? లేక నీతో తోటి వ్యాపారి కూడా ఉన్నాడా? ప్రొద్దున నువ్వు ఆ వ్యాపారిని చూశావా? అంత ప్రొద్దున్న చీకటి ఉండగానే ఎందుకు ప్రయాణం చేస్తున్నావు?" అని ప్రశ్నించటం ప్రారంభించాడు.

ఈ ప్రశ్నలన్నింటికీ జరిగిన సంగతంతా ఆఫీసరుకు చెప్పి – "మీరు నన్ను ఎందుకు ఇన్ని ప్రశ్నలు వేస్తున్నారు? నేనేమి దొంగను, దోచుకునేవాడ్ని కాదు కదా? నేను నా వ్యాపారం నిమిత్తం వెళ్తున్నాను. నన్ను మీరు ఇలా ప్రశ్నలు అడుగకూడదు" అన్నాడు.

"నేను ఈ జిల్లా పోలీస్ ఆఫీసర్‌ని. రాత్రి నీతో కలిసి బసచేసిన వ్యాపారిని ఎవరో గొంతుకోసి చంపివేశారు. కనుక నీ సామాను మేము సోదా చెయ్యాలి" అని ఆ పోలీసులతో కలసి 'ఆక్సినోన్' సామానంతా వెదకసాగారు. అందులో ఓ కత్తి దొరికింది. "ఇది ఎవరి కత్తి?" అని అరిచాడు.

రక్తంతో తడిసిన ఆ కత్తిని చూసి భయపడిపోయాడు.

"ఈ కత్తిమీద నెత్తురు ఎలా వచ్చింది?" అన్నాడు ఆఫీసరు. 'ఆక్సినోన్' జవాబు చెప్పాలని నోరు తెరిచాడు. కాని భయంతో వణికిపోతూ "ఆ కత్తి నాదికాదు. నా సామానులోకి ఎలా వచ్చిందో నాకు తెలియదు" అన్నాడు.

"ఈ ఉదయం ఆ వ్యాపారి గొంతు తెగిన శవం అయ్యాడు. అంతా నెత్తురుమయం. నీకొక్కడికే ఆ అనుకూలత ఉన్నది. ఆ సత్రం లోపల గడియ వేయబడి ఉన్నది. నీవు తప్పితే లోపల మరెవ్వరూ లేరు. ఇప్పుడేమో నెత్తుటి కత్తి నీ సామానులో ఉన్నది. ఇప్పుడు చెప్పు అతనినెలా చంపావు? ఎంత డబ్బు దొంగిలించావు?" అన్నాడు.

అందుకు ఆక్సినోన్ ప్రమాణం చేశాడు. "రాత్రి టీ త్రాగిన తర్వాత ఆ వ్యాపారిని అసలు చూడలేద"నిన్నాడు. తన సొంత డబ్బు ఎనిమిది వేలు తప్ప తన దగ్గర ఇక డబ్బులు ఏవీ లేవన్నాడు. ఈ మాటలు చెప్పేటప్పుడు అతని ముఖం పాలిపోయింది. మాటలు తడబడ్డాయి. ఆ ఆఫీసరు ఆక్సినోన్‌ని బంధించి, తన బండిలో వెయ్యమన్నాడు. అతన్ని బంధించి బండిలో పడేశారు. ఆక్సినోన్ ఏడ్వడం ప్రారంభించాడు. అతని డబ్బు, బండి, గుఱ్ఱాలు మొత్తం వాళ్ళు తీసుకొని అతనిని దగ్గరలో ఉన్న పట్టణ చెరసాలలో వేశారు. అతని ప్రవర్తన గురించి అతని సొంత ఊరులో విచారించారు. పూర్వపు రోజుల్లో అయితే ఆక్సినోన్ త్రాగుతూ సమయాన్ని వృధా చేసేవాడు కాని ప్రస్తుతం అతడు చాలా మంచివాడని చెప్పారు. తర్వాత కోర్టులో కేసు నడిచింది. 'రెజోను' వ్యాపారిని హత్యచేసి ఇరవై వేల డబ్బు దోచుకున్నాడని నేరం మోపబడింది. అతని భార్య నిరాశ చెందింది. ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో తెలియదు. ఆమెకు పాలు త్రాగే బిడ్డ ఉన్నాడు. మిగిలిన పిల్లలు కూడా చిన్నవారే! పిల్లలను తీసుకొని భర్త ఉన్న చెరసాల ఉన్న ఊరికి వెళ్ళింది. మొదట్లో ఆమెకు అనుమతి లభించలేదు. కాని చాలాసేపు బ్రతిమలాడిన తర్వాత ఆమెకు అనుమతి లభించింది. లోనికి వెళ్ళి – తన భర్త చెరసాల దుస్తులలో, దొంగలు, దోపిడిగాండ్ర మధ్య ఉండడం చూసి అదిరిపడి మూర్ఛబోయింది. చాలాసేపటి వరకు తేరుకోలేదు. ఇంటివద్ద విషయాలు అన్ని చెప్పి "ఇప్పుడు నేనేమి చెయ్యాలి?" అని అడిగింది.

"ఏముంది, రాజుగారి దగ్గరకు వెళ్ళి ఒక అమాయకుని నాశనము నుండి తప్పించమని ప్రార్థించు చాలు" అని చెప్పాడు. "నేను చక్రవర్తికి దరఖాస్తు చేశాను. కాని అది అంగీకరించ బడలేదు" అని చెప్పింది. ఆక్సినోన్ ఏమి మాట్లాడకుండా నేలవైపు చూస్తున్నాడు. అతని భార్య తన చేతి వ్రేళ్ళను భర్త తల వెంట్రుకలలో దూర్చి "నేను ఆ రోజు నీకు చెప్పాను. నేను కలగన్నాను. ఇప్పుడు వెళ్ళవద్దని, కలలో నీ వెంట్రుకలు అన్నీ తెల్లగా అయిపోయాయి. నాకైనా చెప్పు నీవీ పని చెయ్యలేదని" అన్నది.

"నీవు కూడా నన్ను నమ్మటం లేదా?" అని ఆక్సినోన్ ఏడ్వడం మొదలుపెట్టాడు. అప్పుడు ఓ సిపాయి వచ్చి ఇక మీరు బయటకు వెళ్ళాలి అని తొందరచేశాడు. ఆక్సినోన్ భార్య – పిల్లలను తీసుకొని వెళ్ళిపోయింది. వారు వెళ్ళి పోయిన తర్వాత ఆక్సినోన్ బాధపడ్డాడు. తన భార్య కూడా తనను అనుమానించింది. కాబట్టి ఇక ఏ మానవునియందు న్యాయము కొరకు ఆశపడకూడదు. దేవునికి నిజం తెలుసు. కాబట్టి దయాదాక్షిణ్యాలు ఆయన దగ్గర నుండే పొందాలి. ఆయననే సహాయం అడగాలి అనుకొన్నాడు ఆక్సినోన్.

అప్పటినుండి ఆక్సినోన్ ఎవరికి ఎటువంటి అప్పీలు చేసుకోలేదు. అతని దండించి 'గనులలో' పనిచేయుటకు పంపబడ్డాడు. కనుక అతనిని కొరడాలతో కొట్టి ఆ గాయాలు మానిన తర్వాత మిగిలిన నేరస్తులతో సైబీరియాలో ఉన్న గనులలో పనిచేయుటకు పంపించారు. ఇరవై ఆరు సంవత్సరాలు ఆ గనులలో నేరస్తునిగా పనిచేశాడు. అతని వెంట్రుకలు తెల్లబడ్డాయి. గడ్డం పొడవుగా పెరిగిన అతనిలో సంతోషము అంతాపోయింది. నిదానంగా నడిచేవాడు. అతను ఎప్పుడు నవ్వలేదు కాని ఎక్కువగా ప్రార్థిస్తుండేవాడు. చెరసాలలో చెప్పులు కుట్టడం నేర్చుకున్నాడు. కొద్దిగా డబ్బులు వస్తే ఆ డబ్బుతో భక్తుల జీవితచరిత్రలు కొనేవాడు. చెరసాలలో చదవగలిగిన వెలుతురు ఉన్నప్పుడు ఆ పుస్తకాలు చదివేవాడు. ఆదివారాలు చెరసాలలో ఉన్న చర్చికి వెళ్ళేవాడు. వాక్యము చదివేవాడు. చక్కని గొంతుతో పాటలు పాడేవాడు. చెరసాల అధికారులు అతని ప్రవర్తనను చూచి ఇష్టపడేవారు. తోటి ఖైదీలు అతని గౌరవించేవారు. అతనిని 'తాత' అని కాని, 'పరిశుద్ధుడు' అనిగాని పిలిచేవారు. ఖైదీలకు ఏదైనా ఇబ్బంది కలిగినపుడు అధికారులు మాట్లాడటానికి ఆక్సినోన్‌ని పంపించేవారు. వారిలో వారికి తగాదాలు కలిగితే ఆక్సినోన్ దగ్గర న్యాయం కోసం వచ్చేవారు.

అతని ఇంటి వద్దనుండి అతనికి ఎటువంటి సమాచారము లేదు. తన భార్య, పిల్లలు ఇంకా జీవించి ఉన్నారో లేదో కూడా ఇతనికి తెలియదు. ఒకరోజు కొత్తగా ఒక గుంపు ఖైదీలు చెరసాలకు వచ్చారు. పాత ఖైదీలు వారి చుట్టూ చేరి వారు ఏ పట్టణాలు, గ్రామాల నుండి వచ్చారో అడుగుచుండే వాడు. వారు ఏ కారణాల వల్ల ఖైదీ అయ్యారో అడిగేవాడు. వాళ్ళు చెప్పుకునే మాటలను ఆక్సినోన్ తల వాల్చి వింటుండేవాడు. అలా వచ్చినవారిలో అరవై సంవత్సరాల పొడవైన బలమైన వ్యక్తి ఉన్నాడు. తెల్లని వెంట్రుకలతో నున్నగా దువ్వుకొని తను ఎందుకు ఈ శిక్ష

అనుభవించవలసి వచ్చిందో చెప్పసాగాడు.

"నేను బండికి కట్టబడివున్న గుఱ్ఱాన్ని తీసుకున్నాను. నన్ను అరెస్టు చేశారు. దొంగిలించానన్నారు.

"నేను దీనిమీద తొందరగా ఇంటికి వెళ్ళి దీన్ని వదిలేస్తా, తిరిగివస్తుంది కదా అనుకున్నాను" అన్నాను. "ఆ బండి అతను నా స్నేహితుడు" అన్నాను.

'నువ్వు దొంగతనము చేశావు' అన్నారు.

"కాని నేను ఎక్కడ ఎప్పుడు దొంగతనము చేసినా వాళ్ళు పట్టించుకోలేదు. చాలాకాలం క్రితం నేను పెద్ద ఘోరం చేశాను. ఆ రోజు నన్ను పట్టించుకోలేదు. అప్పుడు నిజానికి నాకీ శిక్ష పడవలసింది. నేను సైబేరియాకి సంబంధించిన వాడినే కాని, నేను అక్కడ జీవించలేదు" అన్నాడు.

"అయితే నువ్వు ఎక్కడనుండి వచ్చావు?" అన్నాడు ఆక్సినోన్. "నేను వాడమీర్ వాడ్ని. నా కుటుంబము అక్కడే ఉన్నది. నా పేరు మేకర్ కాని, నన్ను అందరు 'సెమినిక్' అంటారు" అన్నాడు. అప్పుడు ఆక్సినోన్ తల పైకెత్తి "సెమినిక్! నీకు ఆక్సినోన్ అనే వాడమీర్ వ్యాపారి తెలుసా? వాళ్ళు ఇంకా జీవించి ఉన్నారా?" అన్నాడు.

"తెలుసు. ఆక్సినోన్ చాలా ధనవంతులు. ఇప్పుడు వారి తండ్రి సైబీరియాలో ఉన్నాడు. మనలాగానే అతను ఓ పాపి" అని, "తాత! నీకు వాళ్ళెలా తెలుసు? నీవు ఇక్కడికి ఎందుకు వచ్చావు?" అన్నాడు.

ఆక్సినోన్ తన కథ చెప్పదలచుకోలేదు. ఒకసారి నిట్టూర్చి "నా పాపాలకి నేను శిక్ష అనుభవిస్తున్నాను. గత ఇరవై ఆరుసంవత్సరాలుగా..." అన్నాడు.

"ఏ పాపముచేశావు?" అన్నాడు మేకర్.

ఆక్సినోన్ – "సరేలే! వీటికి నేను అర్హుడనే" అన్నాడు.

కాని తోటి ఖైదీలు ఆక్సినోన్ ఏవిధంగా ఈ చెరసాలకు వచ్చాడో చెప్పారు. ఎవరో ఒకరు ఒక వ్యాపారిని చంపి, ఆ కత్తి ఆక్సినోన్ సంచిలో పెట్టినందువలన నిర్దోషి అయిన ఆక్సినోన్ అన్యాయపు శిక్ష అనుభవిస్తున్నా డన్నారు. వెంటనే మేకర్ ఆక్సినోన్ వైపు చూచి "ఇది చాలా ఆశ్చర్యం! నిజంగా ఆశ్చర్యం! ఇప్పుడు నీవెంత పెద్దవాడవయ్యావు!" అన్నాడు.

మిగిలినవారు – "నువ్వు ఎందుకు ఇంతగా ఆశ్చర్య పోతున్నావు? ఇంతకుముందు నువ్వు ఆక్సినోన్ని ఎక్కడ చూచావు?" అని అడిగాడు. కాని అతను జవాబు చెప్పకుండా "మనిద్దరం ఇక్కడ ఈ విధంగా కలుసుకోవడం ఆశ్చర్యం" అన్నాడు.

"ఒకవేళ నువ్వు ఈ కథంతా వినివుంటావు. లేకపోతే ఇంతకు ముందు నన్ను చూచివుంటావు" అన్నాడు ఆక్సినోన్.

"నేనెలా వింటాను? ఈ జగతి అంతా కట్టు కథలతో నిండివున్నది. అయినా ఇది జరిగి చాలా కాలమయింది కదా!" అన్నాడు.

"ఆ వ్యాపారిని ఎవరు చంపారో నీకు తెలిసి వుంటుంది" అన్నాడు ఆక్సినోన్.

అందుకు మేకర్ పెద్దగా నవ్వి "ఆ కత్తి ఎవరి సంచిలో ఉందో వానికి తప్ప అతనిని చంపినదెవరో ఎవరికి తెలుస్తుంది? అతను పట్టుబడేంతవరకు అతను దొంగకాడు. అయినా ఎవరైనా తలక్రింద ఉన్న సంచిలో కత్తిని ఎలా పెట్టగలరు? అలా పెడుతుంటే మెళకువరాదా?" అన్నాడు.

అప్పుడు ఆక్సినోన్కి అర్థమయింది. ఆ వ్యాపారిని చంపింది మేకరేనని. అక్కడ నుండి లేచి వెళ్ళిపోయాడు. ఆ రాత్రంతా ఆక్సినోన్ నిద్రపోలేదు. అన్నిరకాల ఆలోచన లతో అల్లాడిపోయాడు. చిన్నబిడ్డను చంకనబెట్టుకొని, ప్రక్కన పెద్దకొడుకుతో తన భార్య నిలుచుంటే తను సంతకి బయలుదేరటం గుర్తొచ్చింది. తను గిటార్తో చక్కగా పాటలు పాడుతూ కేరింతలు కొట్టేవాడు. తనను అరెస్టు చెయ్యడం, కొరడాలతో కొట్టడం, జనులంతా చుట్టూ మూగివుండడం, ఇరవై ఆరు సంవత్సరాల చెరసాల జీవితం, అంతా ఆలోచనలతో అల్లాడిపోయాడు. చనిపోవాలనుకున్నాడు.

తరువాత తన శత్రువైన మేకర్ని చంపాలనుకున్నాడు. ఒకవేళ తను చనిపోవాల్సి వచ్చినా పగతీర్చుకోవాలను కున్నాడు. రాత్రంతా ప్రార్థిస్తూనే ఉన్నాడు. పగటి సమయంలో మేకర్కి కనబడకుండా ఉన్నాడు. ఒకరాత్రి ఆక్సినోన్ నిద్రపోలేదు. ఏమి చెయ్యాలో తోచలేదు. ఆ రాత్రి అతను చెరసాలలో నడుస్తుంటే కొంత మట్టి – ఖైదీలు పండుకొనిన స్థలమునుండి రావడం చూశాడు. అతను నిలబడ్డాడు. మేకర్ అక్కడవున్న ఓ బీరువా ప్రక్కన గుంటలోనుండి పైకి లేస్తూ ఆక్సినోన్ను చూచి అదిరిపోయాడు. ఆక్సినోన్ వెంటనే అక్కడనుండి కదిలిపోతుంటే మేకర్ వచ్చి అతని చేతులు పట్టుకొని "మనం పారిపోవడానికి ఓ సొరంగము లాంటిది త్రవ్వుతున్నాను.

త్రవ్విన మట్టిని నా పొడుగు బూట్లలో చేర్చి పగలు పనికి వెళ్ళినపుడు పడేస్తున్నాను. ఈ సంగతి ఎవరికి చెప్పవద్దు. నువ్వు కూడ తప్పించుకొని పోవచ్చు. ఒకవేళ ఏమైనా వాగావంటే నిన్ను చంపేస్తాను" అన్నాడు.

ఆక్సినోన్ కోపంతో ఊగిపోయాడు. తన చేతిని ప్రక్కకు లాగి "నాకు ఇక్కడనుండి పారిపోయే ఉద్దేశ్యము లేదు. నువ్వు నన్ను ఇంతకుముందే చంపేశావు. అయితే నీవు ఒకటి తెలుసుకో! నేనేమి చేసినా అది దేవుని నడిపింపు ప్రకారం జరుగుతుంది" అన్నాడు.

మరునాడు ఖైదీలను బయటకు నడిపిస్తున్న ఓ సైనికుడు ఎవరో ఒక ఖైదీ తన బూట్లనుండి మట్టిని తెచ్చి బయట పడవేసినట్లు గమనించాడు. ఆ చెరసాలను పరీక్షించినపుడు సొరంగము ఒకటి కనబడింది. గవర్నరు వచ్చి ఖైదీలను ప్రశ్నించాడు. అందరూ "మేమెరుగము" అన్నారు. తెలిసిన వారు కూడా మేకర్‌ని చచ్చేంతవరకు కొరడాలతో కొడతారని చెప్పలేదు. చివరికి గవర్నరు ఆక్సినోన్ వైపు చూచి "నీవు నిజాయితీపరుడవు. దేవుని మీద ఆనపెడుతున్నాను, నువ్వు నిజం చెప్పు" అన్నాడు.

ఆక్సినోన్ ఏమి పట్టనివానివలె చూచాడు. అతని చేతులు పెదాలు వణుకుతున్నాయి. చాలాసేపటివరకు ఒక్క మాట అయినా పలుకకుండా నిలుచున్నాడు. ఆలోచిస్తు న్నాడు. నా జీవితం నాశనము చేసిన వానిని నేనెందుకు కాపాడాలి? నేను నిజం చెబితే అతను మరణించేవరకు కొరడాలతో కొడతారు. నేనతని గురించి అనుకొన్నది నిజమో, కాదో కదా? నిజం చెబితే నాకేంటి లాభం?

"చెప్పు పెద్దాయన. ఈ సొరంగము త్రవ్వుతున్నది ఎవరు?" అని గవర్నరు అడిగాడు.

"నేను చెప్పలేను యువర్ ఆనర్! నేనతని గురించి చెప్పడం దేవుని చిత్తంకాదు. నేను మీ చేతిలో ఉన్నాను. నన్ను మీ ఇష్టం వచ్చినట్లు చేయండి" అన్నాడు.

గవర్నరు అతనిని ఎంతగా అడిగినా ఆక్సినోన్ నోరెత్తలేదు. కనుక ఆ సంగతి అంతటితో వదిలివేశారు. ఆ రాత్రి నిద్రపట్టే సమయములో చీకట్లో ఎవరో వచ్చి ఆక్సినోన్ పడకమీద కూర్చున్నారు. ఆక్సినోన్ నిదానించి చూస్తే – అతను మేకర్.

"నావద్దనుండి ఇంకా నీకేమి కావాలి? ఇప్పుడు నువ్వు నా వద్దకు ఎందుకు వచ్చావు?" అన్నాడు.

మేకర్ ఏమి మాట్లాడలేదు. "నువ్వు ఇక్కడనుండి వెళ్ళు, లేదా నేను గార్డును పిలుస్తాను" అన్నాడు.

అప్పుడు మేకర్ మోకాళ్ళ మీద వంగి "నన్ను క్షమించు" అన్నాడు. "ఎందుకు?" అన్నాడు ఆక్సినోన్.

"ఆ వ్యాపారి గొంతుకోసి కత్తిని నీ సంచిలో పెట్టింది నేనే! నిన్ను కూడా చంపాలనుకున్నాను. కాని బయట అలికిడి అయింది. కత్తిని నీ సంచిలో పెట్టి కిటికీలోనుండి పారిపొయ్యాను" అన్నాడు.

ఆక్సినోన్ నిశ్శబ్దంగా విన్నాడు. ఏమి చెప్పాలో తెలియలేదు. మేకర్ అలా మోకాళ్ళ మీదనే ఉండి చేతులు జోడించి "దేవుని ప్రేమను బట్టి నన్ను క్షమించు. నేను నా నేరాన్ని ఒప్పుకుంటాను. ఆ వ్యాపారిని చంపింది నేనే అని చెబుతాను. అప్పుడు నిన్ను వదిలివేస్తారు. నువ్వు ఇంటికి వెళ్ళవచ్చు" అన్నాడు.

"ఇది చెప్పడం నీకు తేలికే! ఇప్పుడు ఇరవై ఆరు సంవత్సరా లయ్యాయి. నా భార్య చనిపోయింది. నా బిడ్డలకు నేనెవరో తెలియదు. నేనెక్కడికి పోవాలి?" అన్నాడు.

మేకర్ లేచి నిలబడలేదు. కాని తన తలను నేలమీద కొట్టుకోవడం ప్రారంభించాడు. "నన్ను క్షమించు, నన్ను క్షమించు" అని ఏడుస్తూ – "వాళ్ళు నన్ను కొరడాలతో కొట్టినపుడు పడిన బాధ ఇప్పుడు నీ విషయంలో పడే బాధ కంటే తక్కువే! నాయందు నీకు గల జాలితో యేసుప్రభువు పేర నన్ను క్షమించు" అన్నాడు.

ఆక్సినోన్ కూడా ఏడ్వడం మొదలుపెట్టాడు. "దేవుడు నిన్ను క్షమిస్తాడు. నేను నీకంటే వందరెట్లు తక్కువవాడిననుకుంటాను" అని అనినప్పుడు అతని హృదయం తేలిక అయిపోయింది. సంతోషం అతని హృదయంలోకి వచ్చింది. ఇంటిమీద ధ్యాసపోయింది. ఈ చెరసాలను వదిలివెళ్ళాలనే తలంపుపోయింది. కాని తన మరణం కొరకు వేచి చూడసాగాడు. ఆక్సినోన్‌కు మాటపోకుండా మేకర్ – ఇరవై ఆరు సంవత్సరాల క్రితం ఒక వ్యాపారి గొంతు కోసి చంపిన విషయం అధికారుల వద్ద ఒప్పుకొన్నాడు.

**ఆక్సినోన్ నిర్దోషి అని తీర్పు వెడలి, సైబీరియాలోని చెరసాల చేరేటప్పటికి ఆక్సినోన్ చనిపోయి ఉన్నాడు.**

# క్రైస్తవులు భయపడతగునా? 5

యోహాను 14:1లో – **మీ హృదయములను కలవర పడనీయకుడి. మరల 27వ వచనములో మనకు శాంతిని అనుగ్రహించి వెళ్ళుచున్నానని** మరల అన్నాడు. కాబట్టి శాంతి ఎలా వస్తుంది? అలజడికి గురికాకుండా మన హృదయాన్ని కాపాడుకోవటంలోను అంటే భయపడకుండా ఉండుట భయపడుటయే కలతజెందే హృదయానికి కారణము అని యేసు చెప్పాడు.

భయమా – విశ్వాసమా? మనం కోరుకొనవలసినది.

మన హృదయాలను కలవరపడనియ్యకూడదని రెండుసార్లు వచనపూర్వకముగా చెప్పబడినది. విడి విడి వచనాలలో చెప్పబడినది. ఒకటవ వచనము, ఇరవై ఏడవ వచనములలోను మనం భయాన్ని మనలో ప్రవేశించకుండా ఉంచగల శక్తి గల వారమై యున్నామని యేసు నిరూపిస్తున్నాడు. మనకే గనుక ఆ శక్తి లేకుంటే యేసు ప్రభువు మనకు ఆ విదముగా సూచన ఇవ్వడు. మీరు భయపడకుడి అని ఆయన ఒత్తి పలుకుచున్నాడు. ఆ ఆజ్ఞను రెట్టింపుచేస్తూ – మీ హృదయములను కలవర పడనియ్యకుడి. (యోహాను 14:27) ఇది సత్యమని స్థాపించబడినది. మత్తయి 18:16, 2కొరింథి 13:1, హెబ్రీయులకు 10:28 కలవరపడిన హృదయము, భయము, ఈ రెంటిని మనం దూరపరచ వలసియున్నాము. ఈ రెండు క్రియాశీలకములు సమన్వయము లేనట్టు కనబడుచున్నను అవి ఉద్దేశ్యములు కావు గాని అవి ఆజ్ఞలైయున్నవి. మనం ఎన్నడును మర్చిపోకుండా గుర్తుపెట్టుకొనవలసిన దేమనగా మన దగ్గరకు వచ్చినవి మన ఇచ్ఛయైయున్నవి. మనం భయపడకూడదని నిశ్చయించుకోవచ్చును. లేదా భయపడి బాధపడేటట్లుగా కూడా కోరుకొనవచ్చును.

భయమును ఎదిరించి పారద్రోలే విధముగా మీ యెడల నేను ప్రయత్నిస్తున్నానని మీరు తెలుసుకున్నారు. నీవెందుకు భయాన్ని పారద్రోలలేకపోతున్నావంటే అవి – నీ రక్షకుని కంటే నిన్ను స్వస్థపరచు వానికంటే బలమైనవని నీవనుకొంటున్నావు. లేక ఏదైనా మొదలుపెట్టటానికి నీకు ఇంకా దైవశక్తి వంటిది అవసరమని నీవనుకొంటున్నావేమో నీ సమస్యలు నీకు అవసరమని నీవనుకొంటున్నావేమో నీ సమస్యలు నేను చులకనగా చూడడంలేదు. నా సమస్యలు నీకు తెలియదు అని కొందరంటారు. వానికి నా జవాబేమిటంటే నీ రక్షకుని శక్తి నీవెరుగవు. అది ఎంతో ఘరోమైన పాపమైనా శుద్ధి చేయగల శక్తి గలది.

దానిని అడ్డుకోవటానికి భయపడవద్దని ప్రజలకు నేర్పించవలసియున్నది.

1పేతురు 5:7–9

**7– ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి.**

**8– నిబ్బరమైన బుద్ధిగలిగిన వారై మెలకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహామువలె ఎవరిని మ్రింగుదునా అని తిరుగుచున్నాడు.**

**9– లోకమందున్న మీ సహోదరుల యందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి**

**విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి.**

ఈవిధముగా విశ్వాస ఆత్మను మీలో వృద్ధి చేసుకొనగలరు. పైన చెప్పిన దానిని బట్టి – దేవుడు మనకు కొన్ని సూచనలు ఇచ్చాడు. సాతానుడు ఎవరిని మ్రింగుదామని తిరుగుతున్నాడు. కనుక వానిని ఎదిరించుడి. ప్రస్తుతము సాతానునకు ఈ ప్రపంచము మీద కొంత హక్కు ఉన్నందున తన అనుచరులంధరితో కలసి గుంపుగా ఎన్నో యోచనలలో ఉన్నాడు. దెయ్యముల ఆత్మలను ఎదిరించుటకు ఆయుధాలను మనం ఉపయోగించవలసి ఉన్నది. (యోహాను 6:63) ఆధ్యాత్మిక ఆయుధాలపై విశ్వాసము లేనివారినే సాతాను భయభ్రాంతులను చేస్తున్నాడు. శోధనలో ఉన్నవారిని దేవుడు ప్రేమిస్తున్నాడని వారు నమ్ముటలేదు. మనకు ఏదో నేర్పించాలని దేవుడు ఈ శోధన బాధలను మనమీదకు రప్పించాడని అంటుంటారు. ఇది సాతాను యొక్క అబద్ధపు మాట.

ఈవిధముగా ఆలోచించేవారు దేవుని యొక్క తలంపులను దేవుని మార్గాలను ఎరుగని వారైయున్నారు. దేవుడు మనుష్యులను ఒత్తిడికి గురిచేసేవాడు కాదు సాతాను (అ.కా. 10:14) దేవుడు తన కట్టడలను తనే మీరడు కనుక – ఎవరైనా సాతానును ఎదిరించి పైన చెప్పబడిన వాక్య ప్రకారము దెయ్యాన్ని కాని దురాత్మలను కాని యేసు నామమున వదలమని అని సాతానును గద్దించే వరకు ప్రభువు అతని తరపున పని ప్రారంభించడు. దేవుని చట్టం ప్రకారం నీవు నీ బాధలు చింతలన్ని నీ తండ్రియైన దేవుని మీద (7వ వచనము ప్రకారం) మనం చెయ్యాలి.

వృద్ధి చెందే విషయములో సూత్రమేమంటే – క్రొత్త విషయం ఏవైనా ఉంటే ప్రతిరోజు దానిని మనం చెయ్యాలి. ఆ విధంగానే చిన్నపిల్లలు నేర్చుకుంటారు. మనం దేవునికి చిన్నపిల్లలమే. (మత్తయి 8:3) వచనాల్ని కంఠతపెట్టి మన ఆత్మీయ విశ్వాసాన్ని బలపరచుకోవాలి.

ప్రతిసారి భయము తన మురికి తలను బయటపెట్టలేదు. భయముతో భయమా యేసు నామములో నిన్ను ఎదిరిస్తున్నాను పో అని గద్దించు. నీ భయాన్ని నేను అడ్డుకొని భయము అనేది ఆత్మ గనుక నీకు ప్రతి విధమైన దురాత్మలను అడ్డుకొని వెళ్ళగొట్టే శక్తి ఉన్నది. మత్తయి 10:1 నిన్ను అణచివేస్తున్న సైతాను దురాత్మలు వెళ్ళిపోవాలి. నీలో ఉన్న పరిశుద్ధాత్ముడు నీ మాటలకు బలము చేకూర్చును.

1యోహాను 4:4

**4– చిన్నపిల్లలారా! మీరు దేవుని సంబంధులు. మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు. గనుక మీరు వాని జయించియున్నారు.**

మనలోనున్న పరిశుద్ధాత్ముడే సర్వశక్తుడైన దేవుడై యున్నాడు. ఈ మాట ద్వారా నిరూపించబడినది. అందువలన ఎటువంటి సాతాను దురాత్మలైన ఎదిరించగల శక్తి గలవారమైయున్నాము. మనకున్న అధికారము ద్వారా దెయ్యములను మనమే వెళ్ళగొట్టగలము. మనకై ప్రభువు వేచి చూస్తున్నాడు. పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయం చేయటానికి పంపించబడ్డాడు. కాని మన తరపున పనిచెయ్యటానికి కాదు.

ఇంతకుముందు నేను చెప్పినట్టుగా దేవుడు మోషేకి ఇచ్చిన అధికారమును ఉపయోగించి ఎర్రసముద్రమును రెండుగా చీల్చియున్నాడు. అప్పుడు మోషే ఇశ్రాయేలు ప్రజలతో ముందుకు (సముద్రము వైపుకు) సాగిపొమ్మని

చెప్పినప్పుడు సముద్రము చీలిపోవటం ప్రారంభమయింది. మాట పలుకబడిన తర్వాత క్రియ ప్రారంభమవుతుంది. మరియు దేవుడు సెలవిచ్చెను – మాట పలుకబడిన తరువాత ఏమి చెయ్యవలెనని ఆజ్ఞ కొరకు పరిశుద్ధాత్ముడు సృష్టిమీద సంచరించుచుండెను. మాట పలుకబడిన తర్వాత ఆయన కోరినది సంభవించినది. దేవుడు పలికిన మాట ప్రకారముగా జరుగుటకు పరిశుద్ధాత్ముడు తన శక్తిని ఉపయోగించాడు. మామూలు ప్రపంచాన్ని మార్చుటకు చేయుటకు దేవుడు ఈ విధానము కొనసాగించాడు. ఇది ఆధ్యాత్మిక చట్టము. వాక్కు చెడు కాని మంచికాని జరిగించుటకు బలము కలగి ఉన్నది.

ఎంత చెడు పరిస్థితిలోనైనా సంఘు పెద్ద – భయాన్ని లోనికి రానివ్వం అని చెప్పవచ్చు. యేసుప్రభుని మాట ప్రకారం నడుస్తూ భయము మనలను కప్పినపుడు దాని అడ్డుకోగలము. కీర్తన 118:6ను నేను వ్యక్తిగతంగా ఇష్టపడతాను. భయాన్ని పారద్రోలుటకు ఒక మంత్రంగా ఉపయోగిస్తాను. నేను ఎందుకు భయపడకుండా ఉండగలనో తెలుపుటకు ఆ మాటను ధ్యానం చేస్తుంటాను. యెహోవా నా పక్షమున ఉన్నాడు. (ఆయన ఉన్నాడు కాబట్టి) నేను ఎన్నడు భయపడను. నరులు నన్ను ఏమి చెయ్యగలరు? (అందరిని మించిన ఘనుడు నాలో ఉన్నాడు)

ప్రియ ప్రజలారా! దేవుని వాగ్దానములను ధ్యానించి విశ్వాసమును అభివృద్ధి పరచుకొనుట ఎక్కువ సమయమును గడపండి. బైబిలు ధ్యానములో ఉండండి. యేసుతో వ్యక్తిగత సాంగత్యము కలిగియుండుటకు నీ వ్యక్తిగత ఆరాధన ఆయనలో ఉండవలెను. విశ్వాసము పెరిగే కొలది నీ ఆత్మలో నుండి భయము పూర్తిగా నెట్టి వేయబడుతుంది. ఇది ఆత్మీయ చట్టము కనుక ఇది జరుగవలసి ఉన్నది. కనుక విశ్వాస ఆత్మగలవాడవై జయజీవితము జీవించు. మన ప్రధాన శత్రువును గురించి మనం తెలుసుకోవలసినది చాలా ఉన్నది.

సమృద్ధియైన కృపలో విశ్వాసవీరులుగా దేవుడు నిన్ను దీవించును గాక.

నాల్గవ భాగం!

ఉపగ్రహాలు, 7ఎక్స్‌ల గురించి విషదపరచుటకు నేను చాలా సమయము వెచ్చించుటకు కారణమేమంటే సమకాలీన సంకరజాతి మరియు వాటికన్ జోస్యుయిట్ పోపు వీరిద్దరికీ మధ్య సంబంధం ఈ చర్చి యుగములో మనం ఈ తరం ఒకరికొకరు ప్రత్యేకముగా సూచించుచున్నది. యదార్ధముగా తిరిగి జన్మించిన విశ్వాసము వారి ఆత్మీయ నేత్రములను చెవులను నేటి పరిస్థితులకు తగినట్టుగా గమనిస్తుండవలెను.

అ.కా. 3:19-21 – **19. ప్రభువు సముఖము నుండి విశ్రాంతి దినములు వచ్చినట్లును**

**20. మీ కొరకు నియమించిన యేసుక్రీస్తును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.**

**21. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట ప్రవచించెను. అంతవరకు యేసు పరలోకవాసియై యుండుట అవశ్యము.**

ఈ భూమిమీద నున్న మానవాళి మాత్రమే విశ్వములో నివశించటములేదని తమ గొప్ప తృజనతో అందరికీ తెలియజేయుటకు 'వాటికన్' సిద్ధముగా ఉన్నదని చాలామందికి తెలియదు. ఈ భూమికి

సంబంధించని సహోదరులు ఈ భూమిని అప్పుడప్పుడు దర్శింప వస్తున్నారని వారు (యఫ్.టి.యస్.) తెలియ జేయబోతున్నారు. ఇ.టి.లు వచ్చారని యు.యఫ్.ఒ.లు చెప్పటమే దీనికి నిదర్శనము. వాటికన్ వారు ఏమి చెబుతారంటే మనలను చేరలేని ఒక ఖగోళములు 7ఎక్స్ అనే గ్రహము తన నాలుగు ఉపగ్రహాలతో చందమామ వంటి వాటిలో ఇ.టి.యస్. ఇక్కడనుండే మన దగ్గరకు వస్తున్నారని తెలుస్తుంది.

ఈ కథనములో మోసగాడైన ఒక రక్షకుని కూడా వీరు తయారు చేసి క్రైస్తవుల భావోద్వేగాలను మొత్తం ఏకపరచటానికి వాటికన్‌లో ఖగోళశాస్త్రవేత్తయైన ఫాదర్ గియాన్ ఇలా చెబుతున్నారు.

క్రైస్తవులు దేవుని యెడల వారి విశ్వాసమును వెంటనే వదులుకోనవసరము లేదు. అనుకోని విధంగా ఆకస్మికముగా వెలుగులోనికి వచ్చిన వేరు ఖగోళ నాగరికతను గురించి మతపరమైన భావనలు జోడించ వద్దు. ఏది ఏమైనప్పటికి భూమికి సంబంధించని గ్రహముల సంగతి వివరించేటప్పుడు సువార్తలను మరలా మరలా చదివి కొత్తగా వచ్చిన సిద్ధాంతములకు (లీమార్టిన్ వ్రాసినవి) పరిగణలోనికి తీసుకొన వలయును.

నేను చెప్పేదానిని గమనించండి. కేథలిక్ సంఘముల బైబిలు మాత్రమే మానవ రక్షణకు ఏర్పాటు చేయబడిన గ్రంథము అని నమ్మని వారే ఎక్కువమంది నేనెరుగుదును. క్రైస్తవ మత విశ్వాసము జనులను అణచి పెట్టి ఉంచగల శక్తి కలిగివున్నది.

రాయన్ సొసైటి – అస్ట్రోనోమల్ రాయల్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ చెప్పేదేమంటే గ్రహాంతరవాసులు ఉన్నారని చెప్పటానికి తిరుగులేని నిదర్శనము – చెప్పుకోగదిన ప్రమాణములు ఉన్నాయని వాదిస్తున్నారు. మరో జీవరాశి ఉందనిన విశ్వాసము రోజురోజుకు బలపడుతూ ఉంది.

గ్రహాంతర జీవుల ఉనికి కేవలం ఒక ఊహగా కాకుండ మానవాళికి సంబంధమైనదిగా చేసే ఋజువులు సమీపిస్తున్నాయి.

కొంతమంది క్రైస్తవులు గ్రహాంతర జీవ జ్ఞానము మరియు ఎగిరే పళ్ళాలు అనేవాటిని అలంకారప్రాయంగా కొట్టివేస్తుంటారు. వీళ్ళకు అతీత విషయములంటే భయం. అంటే మానవాతీతమైనవి. నెఫీలీయులు, అద్భుతాలు, సూచనలు అంత్యదినాల్లో ఆకాశం నుండి అగ్ని దిగే విషయం మొదలైనవి నమ్మటం అంటే భయపడతారు. వీరు బైబిలు చరిత్రను మరచిపోతారు. గ్రహాంతర విషయాలు, హైబ్రీడ్ వంటివి పిచ్చి విషయాలుగా లెక్కిస్తారు. అయితే కన్యక గర్భము ధరించటం, గాడిద మాట్లాడటం, గొడ్డలి తేలటం వంటి విషయం ఆలోచించరు.

ఎర్రసముద్రం చీల్చబడి లక్షలమంది దాటటం ఊహించటానికి అసాధ్యమైన క్రియ అయితే దేవునికి ఇది సాధ్యం. ఒక్కరోజు పని మాత్రమే.

కేథలిక్ వర్గము మనుష్యులచే ఏర్పాటు చేయ బడింది. సంఘాన్ని ఉచ్చులోకి దించే అన్ని విషయాలు, భయాలు, చర్చి కట్టడాలు విగ్రహాలు ఆత్మీయ జీవితానికి సంబంధం లేదు. నిజమైన ఆత్మీయ వ్యక్తులు దేవునితో సంబంధం కలిగి ఉంటారు. వారు దినమెల్ల కలిగి యుంటారు. బాహ్య సంబంధమైనవి నిజమైన ఆరాధన ఇవ్వలేదు. ఆయన వాక్యానికి మనం పశ్చాత్తాపం, వినయం కలిగిన హృదయం కలిగి ఆయన వద్దకు వస్తాము. ఆయనను కనుగొంటాము. (యెషయా 66:2)

**(సశేషం)**

# హాగరు


శ్రీమతి కె. రేచల్ జోసఫ్

అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారాయి తన దాసియైన హాగరు అను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రామునకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను.

బైబిలు గ్రంథములో ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మనకు తెలియపరచబడిన స్త్రీలలో స్త్రీకి జన్మించిన స్త్రీలలో దేవుడు మాట్లాడిన మొదటి స్త్రీ హాగరు. ఈమె అబ్రాము వంశీయురాలు కాదు. చిన్నతనము నుండి దేవుడైన యెహోవాను ఎరిగినది కాదు.

అబ్రాము వెండి బంగారము కలిగి బహు ధనవంతుడై యుండెను. అతని ఇంట పుట్టి అలవరచబడిన మూడు వందల పదునెనమండుగురు యోధులు కలిగియుండిరి. ఆ దేశవాసుల మధ్య మహారాజై యుండెను. ఆయన సంస్థానములో ఆయనపై ఆధారపడి జీవించేవారు దాదాపు వెయ్యి కుటుంబములు. వీరిలో ఎందరో యౌవన స్త్రీలు కన్యలు ఉన్నారు. అప్పటికి 76 సంవత్సరాల వయసున్న శారాయి తను ఇక పిల్లలను కనగలిగిన స్త్రీ తత్త్వమును కోల్పోయినదని గ్రహించి తన దాసి అయిన ఐగుప్తీయురాలిని తన పెనిమిటికి భార్యగా ఇచ్చినది.

ఈ సంఘటన జరుగక మునుపు యెహోవా వాక్యము అబ్రాహామునకు దర్శనమందు వచ్చి ...నీ గర్భవాసమున పుట్టబోవుచున్న వాడు నీకు వారసుడగునని చెప్పెను. శారాయి గర్భవాసమున అని అనలేదు. దేవుని దృష్టిలో శారాయి గొప్పతనము లేదు. హాగరు తక్కువ తనము లేదు. అయితే హాగరును నేటి ఒక గొప్ప జనాంగమునకు జనకురాలిగా ఎన్నుకొనుటకు ఆమె గొప్పతనము ఏమిటి? ఆమె అబ్రాము భార్య అయిన తర్వాత అబ్రాము దేవునియందు ఆమె విశ్వాసమే తన యజమానురాలి ప్రేమకు పాత్రురాలై ఆమె పెనిమిటిని పంచుకొనినది.

శారాయి హాగరును శ్రమపెట్టినందున ఆమె యొద్ద నుండి పారిపోయినది. కాని శారాయితో తగవులాడలేదు. యెహోవా దూత అరణ్యములో నీటిబుగ్గ యొద్ద ఆమెను కనుగొని, నీ యజ మానురాలి యొద్దకు తిరిగివెళ్ళి ఆమె చేతిక్రింద అణగియుండుము అని చెప్పిన మాటకు ఆమె అహం ఆమెకు అడ్డురాలేదు. దేవుని మాట ఎంత కఠినముగా కనిపించినా లోబడుటకు ఎంతటి విశ్వాస జీవితము కలిగియుండాలి?

దేవునికి 'చూచుచున్న దేవుడవు నీవే' అను పేరు తనతో మాటలాడిన యెహోవాకు పెట్టెను. దేవునికి పేరు పెట్టిన మొదటి మానవురాలు ఈమె. ఎంత గొప్ప ధన్యత. వాగ్దాన పుత్రుడైన ఇస్సాకు వివాహము కాకమునుపు ఈ నీటిబుగ్గ యొద్దనే నివశించి ఇక్కడనే ఆయన దేవుని ధ్యానించేవాడు. ఇక్కడనే రిబ్కాను ఆయన స్వీకరించాడు.

శారా కనాను దేశమందలి హెబ్రోనను కిర్యతర్బాలో మృతి పొందినప్పుడు అబ్రాహాము ఆమె దగ్గర లేడు. శారా మరణ వార్త విని ఆమెను గూర్చి అంగలార్చుటకును ఆమెను గూర్చి యేడ్చుటకును వచ్చెను. శారా నీతో చెప్పు ప్రతి విషయములో ఆమె మాట వినుము అని చెప్పిన దానినిబట్టి అబ్రాహాము ఇష్మాయేలును, హాగరును శారా యొద్దనుండి పంపివేసెను. అయితే ఆమెను వదలి వేయలేదు. హాగరు అబ్రాహాము భార్య. ఆమె విశ్వాసి. ఆమె రెండవ ప్రయాణములో దేవుని దూత ఆకాశము నుండి హాగరును పిలిచినది. ఆ చిన్నవాడు ఉన్నచోట దేవుడు వాని స్వరము వినియున్నాడు. తర్వాత దేవుడు ఆమె కన్నులు తెరచినందున ఆమె నీళ్ళ ఊట చూచినది.

దేవుడు ఆ చిన్నవానికి తోడైయుండెను. నేడు మన పిల్లలకు దేవుడు తోడైయుండవలెనని మనము కోరు కుంటాము, ప్రార్థిస్తాము. హాగరు యొక్క మనుమలు 12 మంది రాజులు. యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుట బహు ధైర్యము పుట్టించును. అట్టివారి పిల్లలకు ఆశ్రయస్థానము కలదు.

# చిన్నపిల్లల పేజి




పిల్లలూ, మీరంతా స్కూల్‌కి వెళ్తూ పాఠాలతో, హోమ్‌వర్క్‌తో, ఆటలతో చాలా బిజీగా ఉన్నారు కదూ! మరి ప్రతిరోజూ బైబిల్ చదువుతున్నారా? ప్రార్థన చేసు కుంటున్నారా? మనం ఎంత బిజీగా ఉన్నా కూడా ప్రతి రోజూ బైబిల్ చదవటం, ప్రార్థించటం మానకూడదు. దానియేలులా కష్టకాలంలో కూడా ప్రార్థించటం మాన కూడదు. మీరు ఒక్కసారన్నా బైబిలు పూర్తిగా చదివారా? మేము చిన్నపిల్లలము కదా అప్పుడే ఎలా చదువుతాము అనుకుంటున్నారా? చిన్నపిల్లలు చాలా గొప్ప కార్యాలు చేసిన సందర్భాలు మనం టీ.వి.లో, న్యూస్‌పేపర్లో చూస్తున్నాము. అలాగే జాషువా అనే పిల్లవాడు దేవుని కోసం ఏం చేశాడో మనం ఈ నెల కథలో తెలుసుకుందా. మరి మనం కథలోకి వెళ్దామా?

ఇంగ్లాండ్ దేశంలోని ఒక పట్టణంలో జాషువా అనే 13 సంవత్సరాల అబ్బాయి ఉండేవాడు. ఆ అబ్బాయి 8వ తరగతి చదువుతుండేవాడు. ఆ అబ్బాయి తల్లిదండ్రులు చిన్నతనంలోనే ఒక ప్రమాదంలో చనిపోవటం వలన వాళ్ళ చిన్నాన్న వాళ్ళింట్లో పెరిగాడు. వాళ్ళు చాలా పేదవాళ్ళు. అయినప్పటికీ వాళ్ళు జాషువాకి మేడగదిలో ఒక రూములో బస ఏర్పాటు చేసి ఎంతో ప్రేమగా చూసుకొనేవాళ్ళు. జాషువా దేవునియందు భయభక్తులతో ఉండేవాడు. ప్రతి రోజూ బైబిల్ చదవటం, ప్రార్థన చేసుకోవడం మర్చి పోయేవాడు కాదు. తను పెద్దయ్యాక దేవుని పని చెయ్యాలని ఎంతో ఆశ కలిగి ఉండేవాడు. తన తల్లిదండ్రులు చని పోయారని బాధపడినప్పటికీ వాళ్ళు దేవుని దగ్గర ఉన్నారు కదా అని సంతోషించేవాడు.

ఒకరోజు జాషువా, వాళ్ళ చిన్నాన్న వాళ్ళతో కలిసి కారులో పిక్నిక్‌కి వెళ్తుండగా దురదృష్టవశాత్తు కారు ప్రమాదానికిలోనై తన చిన్నాన్న కుటుంబం మొత్తం చనిపోతారు. జాషువాకి మాత్రం వెన్నెముకకి బలమైన దెబ్బ

తగలటంతో లేచి నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. తల్లిదండ్రులు లేని జాషువా, ఇప్పుడు చిన్నాన్న వాళ్ళను పోగొట్టుకొని, తను లేచి తిరగలేని పరిస్థితులు రావటం జాషువాను చాలా కృంగదీసింది. అయినప్పటికీ జాషువా దేవున్ని ఎప్పుడూ నిందించలేదు. దేవా, నేను ఒక్కడినే ఇలాంటి పరిస్థితుల్లో బ్రతికి మాత్రం ఏం చేస్తాను. నన్ను కూడా తీసుకుపో అని ప్రార్థించేవాడు. ప్రభువా, నేను పెద్దయ్యాక నీ పని చెయ్యాలని ఎంతో ఆశ కలిగి యున్నాను కదా! మరి ఇలాంటి కదలలేని పరిస్థితుల్లో నీ పని ఎలా చెయ్యగలను? అని ఎంతో బాధపడేవాడు. అయితే వాళ్ళింట్లో ఉండే పనిమనిషి జాషువాకి ధైర్యం చెప్తూ ప్రేమగా చూసుకొనేది.

జాషువా కిటికీ ప్రక్కనే మంచం మీద పడుకొని కిటికీలో నుండి బయటకు చూస్తూ రోడ్డు మీద వచ్చే పోయే వాళ్ళని గమనిస్తూ ఉండేవాడు. కొంతమంది ముఖాలు ఎంతో బాధతో కష్టంలో ఉన్నట్లు గమనించే వాడు. వాళ్ళకి దేవుని వాక్యం తెలిస్తే ఎంతో సంతోషంగా ఉండేవాళ్ళు కదా అనుకునేవాడు. కానీ వాళ్ళకి ఎవరు చెప్తారు? అనుకున్నాడు. అలా ఆలోచిస్తూ ఉండగా జాషువాకి వెంటనే ఒక ఆలోచన తట్టింది. వెంటనే పనిమనిషిని పిలిచి ఒక నోట్‌బుక్, పెన్ను తెప్పించు కున్నాడు. నోట్‌బుక్‌లో పేజీలని చిన్న చిన్న ముక్కలుగా చింపి, వాటి మీద దేవుని వాక్యాలు వ్రాసి వాటిని మడతపెట్టి వాటిని ఒక్కొక్కటిగా కిటికీలో నుండి క్రిందకి వేసేవాడు. ఎవరి మీదైనా ఆ చీటి పడినప్పుడు వాళ్ళు తీసుకొని చదువుకుంటారు కదా అని. దేవుడు తనకి ఇచ్చిన ఆలోచనకై దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు. అలా ప్రతిరోజూ కాగితాల మీద దేవుని వాక్యం రాస్తూ కిటికీలో నుండి క్రిందకి వేస్తూ ఉండేవాడు.

ఆ పట్టణంలోనే బిల్ అనే పెద్ద కోటీశ్వరుడు ఉండేవాడు. అతనికి ఎన్నో వ్యాపారాలు, పెద్ద పెద్ద భవంతులు, కార్లు, ఎంతోమంది పనివాళ్ళు ఉండేవారు. అయినా అతనికి ఎప్పుడూ మనశ్శాంతి ఉండేది కాదు. అనేక సమస్యలతో సతమతమవుతూ ఉండేవాడు. ఒకరోజు బిల్ కారు నడుపుకుంటూ ఆఫీసుకు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ నడుపుకుంటూ వచ్చి బిల్ కారుని గుద్దటంతో ఆ బైక్ మీద ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే చనిపోతారు. పోలీసులు బిల్‌ని అరెస్ట్ చేసి, బెయిల్ మీద విడుదల చేస్తారు. బిల్‌కి శిక్ష పడుతుందని అందరూ అనుకుంటుంటారు. బిల్‌కి ఆ రాత్రి నిద్రపట్టదు. ఉదయాన్నే లేచి ఎంతో బాధపడుతూ తనను ఎవరు కాపాడగలరు అనుకుంటా వాకింగ్ చేసుకుంటూ జాషువా ఉండే మేడ ప్రక్కగా వెళ్తుండగా, సరిగ్గా జాషువా ఉన్న కిటికి దగ్గరకు వచ్చినప్పుడు పైనుండి ఒక చీటి బిల్ మీద పడుతుంది. బిల్ ఆ చీటి ఏమిటో అని తీసి చదవగా "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షింపబడుదురు" అన్న వాక్యం కనిపిస్తుంది. వెంటనే బిల్‌కి కొండంత ధైర్యం వస్తుంది. దేవుడు తనకు తోడు ఉన్నట్లు ఆ చీటి ద్వారా తెలియజేశాడని అర్థం చేసుకొని ఆ చీటి ఎక్కడ నుండి పడిందో చూసి, ఆ మేడ గదిలోకి వెళ్తాడు. జాషువా చీటీల మీద వాక్యాలు వ్రాస్తూ కనిపిస్తాడు. ఆ చీటి చూపించి "బాబు, నీవేనా ఈ చీటి కిటికీలో నుండి క్రిందికి వేసింది" అని అడుగుతాడు. "అవునండీ" అని సమాధానం చెప్తాడు జాషువా. అప్పుడు బిల్ తన పరిస్థితి అంతా చెప్పి, ఆ చీటి వలన తను ఎంత ఆదరణ పొందాడో చెప్పాడు. ఇద్దరూ సంతోషిస్తాడు.

జాషువా పరిస్థితి చూసిన బిల్, "జాషువా నీవు నాతో కూడా మా యింటికి రా బాబూ, నేను నిన్ను పెంచుకుంటాను" అని చెప్తాడు. అయితే జాషువా రానని చెప్తాడు. "ఎందుకు బాబూ, ఇక్కడ ఒంటరిగా ఉండటం నాతో వస్తే, నా ఆస్తి మొత్తానికి నిన్ను వారసుడిని చేస్తాను. నీకు వైద్యం చేపించి మామూలు మనిషిని చేపిస్తాను, నీకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటాను" అని బతిమాలుతాడు. "నేను రాలేనండీ"

**...మిగతా 23వ పేజీలో**



# సమస్తము సమకూడి జరుగుచున్నవి

రెవ. డా. జోసఫ్ కొడవటికంటి

ఈ విధంగా అన్యజనాంగమునకు జయము కలుగుతూ దేవుని బిడ్డలకు ఓటమిలాగా జరుగుతున్నప్పుడు దేవుని బిడ్డలు ప్రభువును విశ్వసించిన వారు నిరాశతో కృంగిపోవటం సహజం. అయితే ప్రభువుని విశ్వసించిన వారందరు దేవుని బిడ్డలు అనే సంగతి మనము ఎప్పుడూ విస్మరించకూడదు. మన దేవుడు మహా రోషముగల దేవుడు. తన వారిని కృంగనివ్వడు. ప్రస్తుత కాలములో ఆ విధంగా కనబడినప్పటికీ విశ్వాసులు కృంగకూడదు. అటువంటి స్థితి కూడా తన ప్రజలకు మేలు కలుగుటకే సమకూడి జరుగుచున్నది అని గుర్తించవలయును. ఎస్తేరు గ్రంథములో ఇశ్రాయేలీయులకు మేలు కలగటానికి అని దేవుడు తనదైన పద్ధతిలో ఈ ఏర్పాటు చేశాడు. ఇశ్రాయేలీయులకు విరోధులైన హామాను ఇంటివారు వారి మిత్ర బృందము అంతా వారికి జయము కలిగినట్లుగా భయము లేకుండా విందులు వినోదాలలో మునిగి తేలుతూ వుంటే దేవుని బిడ్డలు అందరూ కూడా సమాజ మందిరంలోకి పరుగులెత్తేటట్లుగా దేవుని సన్నిధిలో గోలగోలగా మొరపెట్టేటట్లుగా దేవుని ఏర్పాటు. ఆ ప్రార్థనల బలమే దేవుని ప్రణాళికను ముందుకు సాగేటట్లుగా చేసింది. ఇశ్రాయేలు శత్రువులను నాశనం చేయటానికి ఇశ్రాయేలీయులే నశించబోవుతున్నట్లుగా దేవుడు కనపరిచాడు. అయితే ఆ నాశనము శత్రువులకే. అలాగే దేవుని బిడ్డల మీద అంటే మన మీదకు వచ్చేటటువంటి అపాయములన్నీ కూడా వైరుల మీదకే మళ్ళించబడతాయని విశ్వాసులు విశ్వసించాలి.

మొర్దెకైని ఉరి తీయటానికి హామాను ఏబది మూరల ఉరికొయ్యను తన యింటి దగ్గర సిద్ధం చేశాడు. అయితే అది తన కొరకే అని అతను గుర్తించలేదు. అలాగే ఇశ్రాయేలీయులందరిని పన్నెండో నెల పదమూడవ తేదీన చంపటానికి శాసనము పుట్టించాడు. అయితే అది తన వారి నాశనానికే అని గుర్తించలేక పోయాడు. ఆ విధమైన శాసనం జరగకపోతే ఇశ్రాయేలీయులు తమ శత్రువుని జయించలేకపోయే వారు. ఇది దేవుని ఏర్పాటు. దేవుని ప్రజల కొరకు సమకూడి జరుగుచున్నవి.

ఆ రాత్రి రాజుకు నిద్రపట్టకపోవడం, రాజ సమాచార గ్రంథం చదవటం మొర్దెకై తన ప్రాణమును కాపాడిన సంగతి రాజుకు తెలియటం, అందుకు అతనిని సత్కరించకపోవటం, రాజు తన తప్పు తెలుసుకొని మొర్దెకైని సత్కరించుటకు అప్పుడే ఆవరణములోనికి ప్రవేశించిన హామానుకే ఆ పని అప్పజెప్పడం, మొర్దెకై తను ఎన్నడూ ఊహించని విధంగా తన శత్రువు చేతనే కొలువు చేయించుకోవటం ఇవన్నీ కూడా దేవుడు తనను ప్రేమించిన వారికి మేలు కలుగుటకై సమకూడి జరుగుచున్నవని గ్రహించగలము.

ఇప్పుడు దేవుడు తను దాచి వుంచిన మేలును బయటకు తీశాడు. ఎస్తేరుని రాజు బహుగా ప్రేమించుట వలన ఎస్తేరు కోరిక మేరకు తన ప్రజలను రక్షించే విధంగా వేరొక శాసనం చేసి తన ప్రజల యొక్క గొప్పతనమును నూట ఇరవైఏడు సంస్థానములన్నింటిలో యూదుల యెడల భయము, గౌరవం కలిగేటట్లుగా తెలియజేశాడు. మొర్దెకైని ఈ సంస్థానములన్నింటిలో ముఖ్యుడుగా చేశాడు. హామాను మొర్దెకైని యాబది మూరల ఎత్తున ఆ చుట్టు ప్రక్కల వున్న వారందరూ చూచేటట్లుగా వ్రేలాడదీసి చంపాలనుకున్నాడు. అయితే దేవుడు ఆ సమయం కొరకు దాచివుంచిన మేలు మొర్దెకైని నూట ఇరవై ఏడు సంస్థానములలో వున్న వారందరికి ఘనుడుగా కనబడేటట్లుగా చేశాడు. కనుక మనకు మేలు కలుగుటకై సమకూడి జరిగే కార్యక్రమములలో ఎన్నో అపజయాలుగా కనబడుతుంటాయి. అయితే ఇవన్నియు దేవుని బిడ్డలకు మేలు కలుగుటకై సమకూడి జరుగుతున్నవని మనం విశ్వసించిన యెడల మన విశ్వాసం చొప్పున మనకు జరుగును. ఆమేన్.




## మీకు తెలుసా?

### బైబిలును గురించిన కొన్ని విషయాలు.....

**పుస్తకములు - 66**

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాతనిబంధన | : | 39 | క్రొత్తనిబంధన | : | 27 |

**అధ్యాయములు - 1189**


| | | | | | |
|---|---|---|---|---|---|
| పాతనిబంధన | : | 929 | క్రొత్తనిబంధన | : | 260 |

**వచనములు - 31084**

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాతనిబంధన | : | 23129 | క్రొత్తనిబంధన | : | 7955 |
| పెద్ద పుస్తకము | : | కీర్తనలు | చిన్నపుస్తకము | : | 3యోహాను |
| పెద్ద అధ్యాయము | : | కీర్తనలు 119 | చిన్న అధ్యాయము | : | కీర్తనలు 117 |
| పెద్ద వచనము | : | ఎస్తేరు 8:9 | | | |
| చిన్న వచనము | : | 1థెస్సలొనీక. 5:19 (ఆత్మను ఆర్పకుడి) | | | |
| | | ఇంగ్లీషు బైబిల్లో (యోహాను 11:35 Jesus wept) | | | |
| మధ్య వచనము | : | కీర్తనలు 118:8 (మనుష్యులను నమ్ముకొనుటకంటె | | | |

మరి కొన్ని విషయాలు వచ్చే నెలలో తెలుసుకుందాం

# యెహోషువ అను యౌవనస్తుడు


బ్రదర్ కె. సామ్రాట్

మనుష్యుడు తన స్నేహితునితో మాటలాడినట్లు యెహోవా మోషేతో మాటలాడుచుండెను. తరువాత అతడు పాళెములోనికి తిరిగి వచ్చుచుండెను. అతని పరిచారకుడును, నూను కుమారుడైన **యెహోషువ అను యౌవనస్తుడు** గుడారము నుండి వెలుపలికి రాలేదు. ఇశ్రాయేలీయులు ఐగుప్తులోని రామసేసు నుండి సుక్కోతుకు ప్రయాణమై పోయిరి. వారు పిల్లలు కాక కాల్బలము ఆరులక్షల వీరులు. వారిలో యెహోషువ ఒకడు. ఇతని మొదటి పేరు హోషేయ.

నాయకుడు, ప్రవక్త అయిన మోషేకు యాజకుడైన అహరోనుకు దేవుడు ఏర్పాటు చేసిన డెబ్బయి మంది పెద్దలకు కూడా యెహోషువవలె యౌవనస్థులైన కుమారులు ఉన్నారు. ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశము నుండి కనానుకు బయలు దేరిన రెండు నెలలకు సీనాయి పర్వత ప్రాంతమునకు 24 మైళ్ళ దూరములో ఉన్న రెఫీదీము చేరారు. ఇశ్రాయేలు వీరులలో ఇంతకు ముందు ఎవరును యుద్ధము చేసి యుండలేదు, చూచి యుండలేదు. విని ఉండవచ్చును. తర్వాత మోషే నాయకత్వములో కొంత తర్ఫీదు పొందియుండ వచ్చును.

అమాలేకీయులు వచ్చి రెఫీదీములో ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయగా మోషే యెహోషువతో 'మన కొరకు మను ష్యులను ఏర్పరచి వారిని తీసికొని బయలువెళ్ళి అమాలేకీయు లతో యుద్ధము చేయుము. రేపు నేను దేవుని కర్రను చేత పట్టుకొని ఆ కొండ శిఖరము మీద నిలిచెదను' అన్నాడు.

ఆరు లక్షల కాల్బలములో ఎన్నో వేలమంది యౌవనస్తులు ఉన్నారు. ఇశ్రాయేలీయుల మొదటి యుద్ధమునకు సర్వసైన్యాధిపత్యము యౌవనస్థుడైన యెహోషువకు మాత్రమే మోషే ఎందుకు అప్పజెప్పాడు? తర్వాత మోషే సూచనతో యెహోషువ కత్తి వాడిచేత అమాలేకు రాజును అతని జనులను గెలిచెను. అప్పుడు యెహోవా మోషేతో జ్ఞాపకార్థ గ్రంథములో దీని వ్రాసి యెహోషువకు వినిపించుము అన్నాడు. అంటే, ఈ యుద్ధ నిర్వహణ దైవచిత్తాను సారముగానే ఈ యౌవనస్తునికి అప్పగింపబడినది. తర్వాత యెహోవా మోషేతో ఇట్లనెను, నీవు కొండ ఎక్కి నా యొద్దకు వచ్చి అచ్చట నుండుము. నీవు వారికి బోధించుటకు నేను వ్రాసిన ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును, రాతిపలకలను నీకిచ్చెదననగా మోషేయు, యెహోషువయు లేచిరి. పర్వతము మీద మోషే నలువది దినములు దేవుని కొరకు ఉంటే యెహోషువ మోషే కొరకు అన్నము, నీళ్ళు లేకుండా ఉన్నాడు.

ఈ భూమి మీద మానవులు నివశించ నారంభించిన నాటనుండి నేటివరకు దేవుని ఏర్పాట్లు నెరవేరబడుచున్నవి. దేవుని వాక్యములో మార్పులేదు. మానవ నైజము, మానసిక స్థితి, ఆలోచనలలో ఏ మార్పు లేదు. మార్పు ఉంటే బైబిలు గ్రంథము ప్రతి తరమునకు ఒకటి వ్రాయబడియుండేది. మానవుడు యౌవనదశలో ఏర్పరచుకొనిన బాట ముగింపు దశ వరకు కొనసాగుతుంది. వయస్సు మీరిన తర్వాత బాహ్య జీవితములో మార్పు రాదు. కనుక మానవులు యౌవనదశ లోనే ప్రభువు చెంత చేరవలసియున్నది. ఇందులో వారి తలిదండ్రుల బాధ్యత ఎంతో ఉన్నది. బిడ్డల మనస్సు నొప్పించటం ఇష్టము లేకనో లేక తలిదండ్రుల జీవితాలు ప్రభువులో లేకపోవటం వలననో కొందరు క్రైస్తవ యౌవనస్తుల జీవితాలు అన్యుల కంటే అధ్వాన్నస్థితిలో ఉన్నాయి.

యెహోషువ యొక్క తలిదండ్రుల గురించి పరిశుద్ధ గ్రంథములో మనకు తెలియపరచక పోయినను యెహోషువ పేరు చెప్పినపుడల్లా నూను కుమారుడు అని చెప్పబడింది. ప్రతి యౌవనస్తుడు తన వివాహము విషయము, ఉద్యోగ విషయము, ఇంకా భవిష్యత్తులో అనేక విషయాలలో ఉన్నతముగా ఎదగాలని అనుకొంటాడు. మనలను హెచ్చించు వాడు, మన భవితవ్యమును సుఖప్రదము చేయగలవాడు ప్రభువు ఒక్కడే. ఆయన దృష్టికి మనం యథార్ధముగా జీవిస్తే ఆయన మన భవిష్యత్తును ఉన్నత స్థితిలో ఉంచుతాడు.

# సాక్ష్యము

నా పేరు షేక్ మీరావలి. మాది గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్ళపాడు గ్రామము. నేను ముస్లిం ఆచార కుటుంబములో జన్మించాను. నా ఆచార విషయాలలో నేను బహు నిష్ఠగలవాడను. ఒకప్పుడు నేను యేసుక్రీస్తు దేవుడు కాదు అని వాదించిన వాడను. నేను 1988 సం॥ములో క్రీస్తును నమ్ముకొనిన ఒక ముస్లిం యువతిని పెండ్లాడాను. ఆమెను చర్చికి వెళ్ళకుండా ఆటంకపరిచే వాడను. అంతేకాక ఆమెను హింసించేవాడను త్రాగివచ్చి కొట్టేవాడను. రికార్డు డ్యాన్సులు చేస్తూ పాపజీవితంలో మునిగి తేలుతూ ఉండే వాడను. నేను ఎక్కువగా నా స్నేహితులతో కలిసి బార్‌లలో త్రాగుతూ ఉండేవాడను.

ఒకసారి నేను నా భార్య చర్చిలో ఉండాగా చర్చిలోనికి వెళ్ళేసరికి అక్కడ అందరూ హల్లెలూయా అని అంటున్నారు. ఏమిటి వీరందరూ పిచ్చోళ్ళు అని అనుకొన్నాను. కాని ఇప్పుడు నేను హల్లెలూయా అనే మాటను అనుక్షణం దేవుని మహిమ పరచుచున్నాను. నా భార్య యేసుక్రీస్తు గురించి, ఆయన సువార్తను గూర్చి నాకు చెపుతున్నప్పుడు నేను వినేవాడను కాను తరువాత దేవుడు నన్ను పచ్చకామెర్ల వ్యాధితో మొత్తాడు. నేను ఆసుపత్రికి వెళ్ళి డాక్టరుగారికి చూపించినపుడు పచ్చకామెర్ల ముదిరి పోయినాయి కనుక నీవు బ్రతకవు అని చెప్పారు. తర్వాత చేసేది లేక ఇంటికి వెళ్ళాను. నా తల్లిదండ్రులు క్రీస్తును నమ్మినందుకు నా భార్యను బట్టి నా బంధుమిత్రులు, సమాజం అందరూ నన్ను వెలివేసి నాకు దూరమైపోయారు. అటువంటి పరిస్థితులలో నా భార్య నా కోసం కన్నీరు కారుస్తూ దేవునికి ప్రార్థించుచుండెడిది. నా భార్య నాకు కీర్తనలు 20:1 వచనభాగాన్ని "ఆపత్కాలమందు యెహోవా నీకు ఉత్తరమిచ్చునుగాక, యాకోబు దేవుని నామము నన్ను ఉద్ధరించును గాక" అను వాక్యంతో నన్ను బలపరిచినది. ఆ రోజున ఇద్దరము కలిసి ప్రార్థన చేసుకొని పండుకొని యున్నాము. ఆ రాత్రి నాకు కలలో విగ్రహాల ఫోటోలు కనిపించాయి. ఛీ ఛీ ఈ విగ్రహాలు నా జీవితంలో శాంతి, సమాధానం లేకుండా చేశాయి ఆపదలో కూడా నన్ను ఆదుకోలేదు ఇవి అని అనుకుంటుండగా ఒక గది కనబడినది. గదిలో తలుపులు వేయబడి యుండగానే యేసుప్రభువు నా దగ్గరకు వచ్చి నా కుమారుడా అని పిలిచాడు. నేను ఆయన పాదాలపై పడినాను.నాయన నా తలమీద చేతులు ఉంచి ప్రార్థన చేశాడు. ఆ దినమందే నాకు స్వస్థత కలిగినది. తరువాత నేను చర్చికి వెళ్ళనారంభించాను. తరువాత వాక్యం వింటూ మారుమనస్సు పొంది జనవరి **2, 1993**న నీటి మూలముగా బాప్తిస్మం పొందాను. తరువాత జనవరి **20-23** తేదీలలో ఉపవాస కూడికల్లో నేను ఆయన పరిశుద్ధాత్మ అభిషేకం పొందాను. అన్యబాషలు దర్శన వరములతో దేవుడు నన్ను నింపియున్నాడు.

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగిఉండవచ్చు, మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా కొంతమంది విశ్వాసములో బలపడవచ్చు అటువంటి గొప్ప సాక్ష్యములను మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**

దేవుడు రెండుసార్లు నన్ను సర్వ సృష్టికి సువార్త ప్రకటించమనిని దేవుడు తన స్వరం ద్వారా నన్ను పిలిచినప్పటికిని నేను లోబడలేదు. దేవుని సేవ చేస్తున్నాను. దేవునికి స్తోత్రము కలుగును గాక!

# విశ్వము



శ్రీమతి రిబ్కా విక్రాంత్

చంద్రమండలాన్ని చేరినంతలోనే మానవుడు అంత రిక్షాన్ని జయించానని అనుకుంటున్నాడు. అయితే చంద్ర మండలం కేవలం అంతరిక్షం యొక్క అంచు మాత్రమే. అంతరిక్షం మన ఊహలను తడబాటు చేసేటంతటి విశాలమైనది.

కొన్ని నక్షత్రాల యొక్క దూరాన్ని గురించి ఆలోచిద్దాం. మనకు దగ్గర్లో ఉండి మామూలు కంటితో చూడగలిగే నక్షత్రం అల్ఫా సెంటోరి. 40 వేల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంది. నీవు కాంతివేగంతో ప్రయాణించగలిగినట్లయితే చంద్రున్ని చేరటానికి ఒకటిన్నర సెకన్లు మరియు సూర్యున్ని చేరటానికి ఎనిమిదిన్నర నిమిషాల సమయం పడుతుంది. కాని అదే వేగంతో అల్ఫా సెంటోరి చేరుకోవాలంటే తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రయాణం చేయాలి. నక్షత్ర సముదాయాలు టెలిస్కోపు సహాయంతో కనబడుతున్నాయి. అవి 650 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి.

ఇప్పుడు కొన్ని నక్షత్రాల పరిమాణం గురించి చూద్దాము. ఓరియన్ బెల్టులో ఉండే బెటెల్గ్యూస్ అనే నక్షత్రం యొక్క వ్యాసం 50 కోట్ల కిలోమీటర్లు. ఈ నక్షత్రం కనుక డొల్లగా ఉన్నట్లయితే అందులో భూమి, సూర్యుని చుట్టూ తన మామూలు కక్ష్యలో పరిభ్రమించవచ్చు. ఎందుచేతనంటే భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించే కక్ష్య వ్యాసం కేవలం 30 కిలోమీటర్లు మాత్రమే.

ఇప్పుడు నక్షత్రాల సంఖ్యను గురించి తెలుసుకుందాం. మన సూర్య కుటుంబం 'పాలపుంత' అనబడే గెలాగ్సీ లేక నక్షత్రవీధిలో భాగం. దీనిలో పదివేల కోట్ల నక్షత్రాలు ఉంటాయి. అందులో సూర్యుడు ఒకటి. మరియు పాలపుంత అనేక అనేక నక్షత్ర వీధులలో ఒకటి మాత్రమే. విశ్వములో మనము టెలిస్కోపులో చూడగలిగితే కనీసం పదికోట్ల నక్షత్ర సముదాయాలు ఉన్నాయి. వాటికి దూరంగా ఇంకా ఎన్నో ఉన్నాయి.

ఈ గ్రహాలు తమ తమ కక్ష్యలలో ఎంత ఖచ్చితంగా తిరుగుతున్నాయో అనేది కూడా చూద్దాము. మనుష్యుని చేత ఎంతో చక్కగా తయారుచేయబడ్డ గడియారము కూడా ఆకాశమందలి నక్షత్రాలంత ఖచ్చితమైనది కాదు. ప్రతి నక్షత్రాన్ని, గ్రహాన్ని సృష్టించి, వాటికి ప్రణాళిక ఏర్పాటు చేసిన ఏదో ఒక అత్యున్నతమైన జ్ఞానము తప్పని సరిగా ఈ విశ్వానికంతటికీ వెనుక ఉండి ఉండాలి.

ఎంత విశాలమైనది విశ్వం. ఎంత చిన్నవాడు మానవుడు. బైబిలును వ్రాసిన వారిలో ఒకరు ఈ విధంగా వ్రాశారు. నేను రాత్రివేళ ఆకాశాన్ని నక్షత్రాలను చూసినప్పుడు ఓ దేవా! నీవు ఈ అల్పుడైన మానవుని యెడల ఆసక్తి ఎందుకు చూపుతున్నావో అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. అయిన ప్పటికీ ఈ విశ్వమంతటికీ సృష్టికర్తయైన దేవుడు మన గురించి జాగ్రత్త తీసికొంటున్నాడు. ఈ అద్భుతమైన సత్యాన్ని బైబిలులో మనం నేర్చుకుంటాము.

ఏదైనా ఒక వస్తువు యొక్క విలువ దాని పరిమాణం బట్టి నిర్ణయమగును. ఒక లక్షాధికారికి ఎకరాల కొద్దీ భూమి ఉండవచ్చును. కాని అతనికి వాని యొక్క చిన్నబిడ్డ తనకున్న ఎంతో భూమికన్నా విలువైనవాడు. దేవుని విషయంలోనూ అంతే. అంతరిక్షం ఎంతో గొప్పది కావచ్చు, నక్షత్రాలు వాటి పరిమాణాంలో మరెంతో పెద్దవి కావచ్చు. కాని దేవుడు మానవుని ఆయన యొక్క మిగిలిన సృష్టికంటే ఎక్కువగా ప్రేమించి కాపాడుతున్నాడు. మానవుడు దేవుని కుమారుడుగా ఉండుటకు, దేవునితో సహవాసం కొరకు సృజించబడ్డాడు. దేవునితో అటువంటి సహవాసం కలిగియుండటం మన ఉనికికి ఒక అర్థాన్ని, ఒక ఉద్దేశాన్ని ఇస్తుంది. మనం సృష్టిలో దేవుని యొక్క గొప్పతనాన్ని చూడగలం కాని దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, మరియు మన గురించి జాగ్రత్త తీసుకుం టున్నాడని బైబిలు బయలుపరుస్తుంది.



# అక్షరయజ్ఞం



## బైబిల్ క్విజ్ - 1

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. దేవుడు ఆదియందు ఏమి సృజించాడు?
2. సృష్టి క్రమము వ్రాయుము?
   1వ రోజు :
   2వ రోజు :
   3వ రోజు :
   4వ రోజు :
   5వ రోజు :
   6వ రోజు :
   7వ రోజు :
3. దేవుడు ఆదామును ఎలా సృజించాడు?
4. దేవుడు స్త్రీని ఎలా నిర్మించాడు?
5. దేవుడు ఆదాము, హవ్వలను ఏమని ఆశీర్వదించాడు?
6. భూజంతువులకు, ఆకాశపక్షులకు పేర్లు పెట్టింది ఎవరు?
7. ఏదేను తోటలో వున్న నది ఎన్ని శాఖలాయెను? వాటి పేర్లు ఏవి?
8. దేవుడు ఆదాము, హవ్వలను తినవద్దని చెప్పిన చెట్టు పేరు ఏమిటి?
9. మంచిచెడ్డల తెలివినిచ్చు చెట్టు ఫలము తింటే ఏమవుతుందని దేవుడు చెప్పాడు?
10. భూజంతువులన్నిటిలో యుక్తిగలది ఏది?
11. దేవుడు సర్పమును ఏమని శపించెను?
12. దేవుడు హవ్వను ఏమని శపించెను?
13. దేవుడు ఆదామును ఏమని శపించాడు?
14. దేవుడు ఏదేను తోటను కాచుటకు వేటిని కాపలాగా వుంచాడు?
15. ఆదాము పెద్ద కుమారుని పేరు ఏమిటి?
16. ఆదాము రెండవ కుమారుని పేరు ఏమిటి?
17. కయీను యొక్క వృత్తి ఏమిటి?
18. హేబేలు యొక్క వృత్తి ఏమిటి?
19. కయీను దేవునికి ఏమి అర్పించాడు?
20. హేబేలు దేవునికి ఏమి అర్పించాడు?
21. కయీను హేబేలును ఏమి చేశాడు?
22. హేబేలు ఎక్కడ వున్నాడని దేవుడు అడినప్పుడు కయీను ఏమని చెప్పెను?
23. దేవుడు కయీనును ఏమని శపించెను?
24. కయీను ఏ దేశము వెళ్ళి నివసించెను?
25. కయీను కుమారుని పేరేమి?

**గమనిక :** గత రెండు నెలలుగా ప్రచురించిన 'పరిశుద్ధగ్రంథ పరిశోధనా పట్టిక' పజిల్ పూర్తి చేయడానికి కష్టముగా ఉన్నట్లు పాఠకులు స్పందించారు. అందుకని ఈ నెల నుండి బైబిల్ క్విజ్ ప్రచురిస్తున్నాము. ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం. కావున ప్రతి ఒక్కరూ ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొని బైబిలు జ్ఞానము సంపాదించటంతో పాటు బహుమతులు గెలుపొందవలసినదిగా కోరుచున్నాము.

## పాఠకులకు శుభవార్త

**'పరిశుద్ధత'** మాసపత్రిక ఈ నెల నుండి ఇంటర్నెట్‌లో చదువుకొనే సౌకర్యము కలదని అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. వెబ్‌సైట్ పేరు **www.holinessmagazine.com.** ప్రస్తుతము మీరు 2014 సంచికలన్నీ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. త్వరలో పాత సంచికలన్నీ ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనే సౌకర్యం కల్పించటానికి ప్రయత్నిస్తాము. కావున విదేశాలలో ఉన్న మీ బంధువులకు, స్నేహితులకు తెలియ జేయవలసినగా కోరుచున్నాము.

## గమనిక

ఫోన్‌లో జవాబులు చెప్పేవారు ఖచ్చితంగా జాబు కూడా వ్రాయలని ప్రకటించాము. ఫోన్‌లో కూడా చెప్పాము. ఫోన్‌లో చెప్తే మీ పేరు ముందుగా నమోదు చేసుకుంటాము కాని, అక్షర యజ్ఞంలో ఉన్న పజిల్స్ అన్నీ కరెక్ట్‌గా వ్రాసి పంపాలి. అప్పుడే ప్రైజ్ ఇవ్వబడుతుంది. ఒక్క అక్షరయజ్ఞం ఫోన్‌లో చెప్తే సరిపోదు. మిగతా పజిల్స్ కూడా కరెక్టుగా వ్రాయాలి.

మీ సమాధానాలు లెటర్ ద్వారా కాని, ఫోన్ ద్వారా కాని మాకు తెలియజేయండి. ఫోను ద్వారా సమాధానాలు తెలియజేసిన వారు ఖచ్చితంగా లెటర్ ద్వారా సమా ధానాలు పంపాలి.మీ సమాధానాలు పంపడానికి చివరి తేది 25-7-2014. మా సెల్ నెం. 9704255416, 8297715298. **(ఈ పోటీలో గెలుపొందినవారికి రూ. 25/- నగదు బహుమతి, ఎక్కువమంది విజేతలయితే లక్కీ డిప్ ద్వారా నిర్ణయించబడును.) మా చిరునామా : బైబిల్ క్విజ్, ఎడిటర్, పరిశుద్ధత, పోస్ట్‌బాక్స్ నెం. 28, ఒంగోలు - 523 001**

**....16వ పేజి తరువాయిభాగం**

అని జవాబిస్తాడు జాషువా. "ఎందుకు బాబూ, నేను చెప్పే మాటల మీద నీకు నమ్మకం లేదా? కావాలంటే ఇప్పుడే నా ఆస్తి మొత్తానికి నిన్ను వారసుడిని చేస్తూ డాక్యుమెంట్స్ రాపిస్తాను" అని చెప్తాడు. అప్పుడు జాషువా "అందుకు కాదండీ, నాకు దేవుని పని చెయ్యాలని చాలా యిష్టం, ఇప్పటి వరకు చెయ్యలేక పోయాను. కానీ, ఇప్పుడు నేను దేవుని పని చేసే అవకాశం వచ్చింది. దీనిని నేను వదులుకోలేను. ఇప్పుడు మీరు నాకు వైద్యం చేపించి నన్ను మామూలు మనిషిని చేసి, మీ ఆస్తంతా నాకు రాసిస్తే నేను దేవుని పని చెయ్యలేనేమో. మీలాగా ఎంతో మంది దేవుని గురించి తెలుసుకొని వాళ్ళ జీవితాలు మార్చుకోవాలి. అందుకే నేను రాలేను" అని చెప్పాడు. "సరే బాబూ, నీ యిష్టం, కానీ నీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు కబురు చెయ్యి" అని చెప్పి బాధపడుతూ వెళ్ళిపోతాడు బిల్.

చూశారా పిల్లలూ, జాషువా దేవుని పని కోసం తనకు వచ్చిన అవకాశాన్ని కూడా వదులుకున్నాడు. మరి మీరు దేవునికోసం ఏం చెయ్యాలనుకుంటున్నారు. కనీసం బైబిల్ పూర్తిగా చదివి దేవుని సంతోషపెట్టగలరా? ఎలాగైనా సరే బైబిలు పూర్తిగా చదవాలి అన్న పట్టుదలతో బైబిలు చదవటం ప్రారంభిస్తే దేవుడు తప్పక సహాయం చేస్తాడు. ప్రతిరోజూ ఐదు అధ్యాయాలు చదివితే ఒక సంవత్సరంలోపే బైబిలు పూర్తి చేయ్యొచ్చు. అప్పుడు దేవుడు మీ విషయమై చాలా సంతోషిస్తాడు. మీరు చేయవలసిందల్లా ప్రతిరోజూ అరగంట సమయం బైబిలు చదవటానికి కేటాయించాలి అంతే. ఇదేమన్నా కష్టమైన పని అనుకుంటున్నారా? దేవుడు మీకు ఆరోగ్యం, తెలివితేటలు, మంచి చదువు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బైబిలు పూర్తిగా చదవటానికి ప్రారంభించండి. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక! వచ్చే నెలలో మరో మంచి కథ చెప్పుకుందాం!

# జార స్త్రీ

-డెస్మండ్ క్రిష్టఫర్ బండి

ఓ యేసునేతా - నా జీవదాతా
కారుణ్యమూర్తి -నా రక్షణ కర్తా
జీవితమే 'రంగుల కల' గా భావిస్తూ
పాపం వైపే పరుగులు తీస్తూ
వ్యభిచార ఊబిలో - కూరుకుపోయాను
ఆ తిమిర సౌఖ్యమే - కోరుకున్నాను

సామాజిక భ్రష్టురాలను
మానసిక దౌర్భాగ్యురాలను
అభిమానాన్నెపుడో అర్పితొలగించాను
మానమునొడ్డి - ఆర్జించాను
నైతికముగా దిగజారిన వనితను
సామాజికముగా - పేరొందిన పతితను

ఎప్పటిలాగే ఓ రోజు :
రాత్రంతా రాచక్రీడలో తేలియాడాను
అదే జీవిత పరమార్థంగా భావించాను
తెలతెలవారగ - తొలికోడి కూయగ
వెలుగు చీకటిని - తరుముచుండగ
శాస్త్రులు, పరిసయ్యులచే - పట్టుబడ్డాను
దేవాలయమునకు - కొనిపోబడ్డాను

నీ కడకు వచ్చినందున మేలు జరిగింది
జీవితమే అనుకోని ఓ మలుపు తిరిగింది
ప్రభూ... రక్షకా!
వారు నన్ను కొట్టే చంపక వదిలించి
నీ చెంతకు నెట్టుకు తెచ్చింది
నాపై జాలి ఎంత మాత్రమూ కాదు
నిన్ను పరీక్షించుటకేనని తెలిసిపోయింది
సరియైన గుణపాఠం నేర్పడం జరిగింది

వారు మోషే ధర్మశాస్త్రాన్ని ప్రస్తావించారు
పట్టువదలక మిము ప్రశ్నలతో ముంచెత్తారు
నా నేరాన్ని ఎరగా తీసుకుని
ఆపై మీ మాటనాధారం చేసుకుని
మీపై నేరం మోపాలని చూశారు
మిమ్మెంతగానో శోధించారు
మీ మాటకోసం కాచారు
నేను అందుకు వేదియున్నాను కనిపెట్టాను

ప్రభూ... నాకైతే ఆ శిక్ష సరియైనదే
ప్రసాదింతురే ఎవరేని క్షమాభిక్ష కోరనిదే
కారుణ్యమూర్తివి - సమాధానాధిపతివి
న్యాయాధిపతులకు న్యాయాధిపతివి

"ఏ మలినము నంటని వాడు
మీలో ముందుకు రావచ్చు
ఏ పాపములేని వాడు
ఆమెపై రాయి వేయవచ్చు" నంటూ
హృదయ రహస్యాల నెరిగిన మీరు
వంగి నేలపై ఏదో వ్రాస్తున్నారు
అంతే... అంతే ప్రభూ
వయస్సు మీరిన వారి నుండి
వయస్సుకు రాని వారి వరకు
నాపై చెయ్యెత్తనైనా లేదు
పల్లెత్తు మాటైనా పలుక లేదు
తేలు కుట్టిన దొంగల్లా
బారులు తీరిన కొంగల్లా
వెనుదిరిగి పోయారు అచేతనంగా... కాదు
ఎగిరిపోయారు వారు... నిశ్శేషంగా
అదేమి చిత్రమో
మీ మాట మహాత్మ్యమో
అందాక అలజడి...
అంతలోనే శ్మశాన నిశ్శబ్దం
ఎవరు చేయి ఎత్తగలరు?
ఎవరు పెదవి విప్పగలరు?
అందరూ పాపము చేసిన వారే కదా!
ప్రతి ఒక్కరూ సాతాను ప్రియ దాసులే కదా!
మీరైనా శిక్షిస్తారని
మాటైనా మాట్లాడుతారని
మదన పడుతూ - ఎదురు చూస్తున్న నేను
'అమ్మా' అన్న పిలుపు విని ఆశ్చర్యపోయాను
ఆ పిలుపుకే నోచుకోని నేను
ఆ భయంకర ఘట్టం నుండి తేరుకున్నాను
ఆ క్షణమే తండ్రీ!... ఆ క్షణమే...
హృదయంలో కదిలింపబడ్డాను
పశ్చాత్తాపంతో మౌనంగా ప్రార్థించాను
మీరూ నాకు శిక్ష విధింపలేదు
మారుగా క్షమాభిక్ష ప్రసాదించారు
నా వేదనా భరిత ప్రార్థన -మీ సన్నిధి చేరింది
క్రీస్తుయేసునందున్న వారికి - ఏ శిక్షా విధియు లేదు
అన్న వాక్కు నెరవేరింది
ప్రభూ! నీ వెంత కృపామయుడవు
పాపము ద్వేషించి - పాపిని ప్రేమించు
సజీవ దేవుడవు - ఉన్నవాడవు
సన్నిహిత స్నేహితుడవు
నా హృదయం కృతజ్ఞతా భావంతో
పులకించింది
ప్రతిగా, బహుమతిగా ఏమివ్వగలనని -
తలచింది
చివరిగా మీరిచ్చిన ఆజ్ఞను పాటించాను
ఇకను పాపము చేయక
మీ కృపలో జీవించాను